Visakha Samacharam
MINI
FUNCTION HALL
100 Seating
Call : 93939 49345

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్




RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 158 విశాఖపట్నం, 02 మార్చి 2024 మంగళవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## 10 ఏళ్లలో ఆర్‌బీఐ చర్యలు భేష్



ముంబయి: రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాపై ప్రధాని మోదీ ప్రశంసల వర్షం కురిపించారు. గడిచిన 10 ఏళ్ల బ్యాంకింగ్, ఆర్థిక వ్యవస్థలో కీలక మార్పులు తీసుకురావడంలో ఆర్‌బీఐ కీలక భూమిక పోషించిందని కొనియాడారు. రిజర్వ్ బ్యాంక్ ఏర్పాటై 90 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ముంబయిలో సోమవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఆర్‌బీఐ గవర్నర్, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యా. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడారు.

"2014లో ఆర్‌బీఐ 80వ వార్షికోత్సవానికి హాజరయ్యా. అప్పట్లో పరిస్థితులు పూర్తి భిన్నంగా ఉన్నాయి. ట్విన్ బ్యాలెన్స్ షీట్ సమస్య తీవ్రంగా వేధించింది. పారు బాకీలతో బ్యాంకులు తీవ్ర ఒత్తిడిలో ఉండేవి. అప్పట్లో బ్యాంకింగ్ వ్యవస్థ భవిష్యత్‌పైనా ప్రశ్నలు తలెత్తాయి. అలాంటిది పదేళ్లలో చాలా మార్పు వచ్చింది. బ్యాంకుల బాగు కోసం మా ప్రభుత్వం రూ.3.5 లక్షల కోట్లను జొప్పించింది.

నాడు దిక్కుతోచని స్థితిలో ఉన్న బ్యాంకులు ఇవాళ లాభాల బాట పట్టాయి. రుణాల జారీలో కొత్త రికార్డులను నెలకొల్పుతున్నాయి. ఈ 10 ఏళ్లలో ఈ మార్పులు అంత సులువుగా ఏమీ జరగలేదు. మా ప్రభుత్వం, ఆర్‌బీఐ అనుసరించిన విధానాలే అందుకు కారణం. బ్యాకింగ్ వ్యవస్థ బాగు విషయంలో మా ఉద్దేశాలు స్పష్టంగా ఉండడంతో ఇవాళ ఈ పరిస్థితి సాధ్యమైంది. భవిష్యత్‌లోనూ ఆర్‌బీఐ భిన్నంగా ఆలోచించాలి. ఇందులో గవర్నర్ శక్తికాంత్ దాస్‌ది అందివేసిన చేయి" అని మోదీ కొనియాడారు. రాబోయే పదేళ్లలో దేశం ఆర్థికంగా స్వావలంబన సాధించాల్సిన అవసరం ఉందని ప్రధాని మోదీ అన్నారు. అప్పుడే ఇతర దేశాల ప్రభావం మనపై పడదన్నారు. మూడోసారి తాము అధికారంలోకి వచ్చాక ఇంకా చేయాల్సింది చాలా ఉందన్నారు. ఈ పదేళ్లలో చూసింది (మిగతా 2లో)

## పోస్టల్ బ్యాలెట్ వినియోగంలో ప్రణాళికాయుతంగా వ్యవహరించాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఎన్నికల ప్రక్రియలో భాగస్వామ్యమయ్యే అధికారులు, సిబ్బంది తాలూక పోస్టల్ బ్యాలెట్ వినియోగంలో ప్రణాళికాయుతంగా వ్యవహరించాలని, ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేశ్ కుమార్ మీనా ఆయా జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. పోస్టల్ బ్యాలెట్ వినియోగం, వయో వృద్ధులు, విభిన్న ప్రతిభావంతుల ఓటు హక్కు వినియోగం తదితర అంశాలపై రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో ఆయన సోమవారం వర్చ్యువల్ విధానంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనుసరించాల్సిన విధానాలు, అవలంబించాల్సిన పద్ధతులపై దిశానిర్దేశం చేశారు. అదే జిల్లాలో నివాసం ఉంటూ అక్కడే పని చేస్తున్న అధికారులు, సిబ్బంది, ఇతర జిల్లాల్లో నివాసం ఉంటూ ఇక్కడ పని చేస్తున్న అధికారులు, సిబ్బంది ఓటు హక్కు వినియోగంలో అవలంబించాల్సిన విధానాలపై, వయో వృద్ధులు, విభిన్న ప్రతిభావంతులు ఇంటి వద్ద నుంచే ఓటు హక్కు వినియోగంలో అనుసరించాల్సిన నిబంధనల మేరకు వ్యవహరించాలని సూచించారు. ఈ మేరకు వివిధ జిల్లాల కలెక్టర్లు వారి సలహాలు, సూచనలు అందజేశారు.

విశాఖపట్టణం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా॥ ఎ. మల్లిఖార్జున, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, ఎంసీసీ నోడల్ అధికారి సీఎం సాయికాంత్ వర్మ, ఏడీసీ కె. విశ్వనాథన్, జిల్లా రెవెన్యూ అధికారి కె. మోహన్ కుమార్, ఆయా నియోజకవర్గాల ఆర్వోలు, నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జగన్ అక్రమాస్తుల కేసుల విచారణలో జాప్యమెందుకు?



దిల్లీ: జగన్ అక్రమాస్తుల కేసుల్లో విచారణ ఎందుకు ఆలస్యమవుతోందని సీబీఐని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. దీనికి గల కారణాలు చెబుతూ నాలుగు వారాల్లో అఫిడవిట్ దాఖలు చేయాలని, విచారణ వేగంగా పూర్తిచేయాలని జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తా ధర్మాసనం ఆదేశించింది.

డిశ్చార్జ్ పిటిషన్ల కారణంగా జాప్యమవుతోందని సీబీఐ తరపున అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్‌వీ రాజు కోర్టుకు తెలిపారు. రాజకీయ కారణాలతో ట్రయల్ ఆలస్యం కాకూడదని ధర్మాసనం వ్యాఖ్యానించింది. రాజకీయ నేత, సీఎం అనే కారణాలతో (మిగతా 2లో)

## చంద్రబాబు వల్లనే పింఛను ఇక్కట్లు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నగరంలోని లా సన్స్ బే కాలనీలో గల వైసీపీ విశాఖ పార్లమెంట్ అభ్యర్థి బొత్స ఝాన్సీ కార్యాలయములో సోమవారం విద్యా శాఖ మంత్రి బొత్స సత్య నారాయణ మీడియా సమావేశంలో మాట్లాడారు.

'ఏప్రిల్ 1న ఆ రెండు పత్రికలు ప్రజలని పూల్ చేస్తున్నాయి. వారికి చంద్రబాబు నాయుడుతో, టీడీపీతో వున్న సంబంధాలు సిటిజన్ ఫర్ డెమోక్రసీ అని నిమ్మగడ్డ రమేష్ కుమార్ ఆధ్వర్యంలో పెట్టారు. వాలంటీర్లతో పెన్షన్ పంపించడానికి వీలు లేదు. దాని వల్ల వైసీపీకి మేలు జరుగుతుంది అని చెబుతున్నారు. గత ఇన్ని సంవత్సరాలుగా వాలంటీర్లు పంచుతున్నారు. ఇప్పుడు మారిపోతారా. మూడు లక్షల మంది పని. ఇంతకు ముందు ఏదైతే పంచాయతీ ఆఫీసుకి వెళ్ళి పెన్షన్ తెచ్చుకోవాలో అదే పనికి మోసానికి పాల్పడుతున్నారు. ప్రభుత్వం దగ్గర డబ్బులు లేక అని తప్పు రాతలు రాయడం. 60లక్షల మంది పేదవారికి పెన్షన్ ఇస్తుంటే అడ్డు కోవడం సబబా? మూడు నెలలు ఇదే ఇబ్బందులు మూడు లక్షల మంది పని చేయించడం వీలు అవుతుందా. రమేష్ లాంటి వ్యక్తులు చేస్తున్న ది తప్పు.. దేముడు (మిగతా 2లో)

## ఏప్రిల్ 6 నుంచి ఏపీ ప్రభుత్వ పాఠశాలల్లో సమ్మేటివ్-2 పరీక్షలు



**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పాఠశాలల్లో ఏప్రిల్ 6 నుంచి సమ్మేటివ్ 2 పరీక్షలు ప్రారంభం కానున్నట్లు పాఠశాల విద్యాశాఖ పేర్కొంది. సమ్మేటివ్ 2 పరీక్షలు ఏప్రిల్ 6 నుంచి 19వ తేదీ వరకు జరగనున్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో 1 నుంచి 9 తరగతులకు, ప్రైవేటు పాఠశాలల్లో 6 నుంచి 9 తరగతులకు రాష్ట్ర విద్య పరిశోధన, శిక్షణ మండలి (ఎన్‌సీఈఆర్టీ) క్వశ్చన్ పేపర్లను అందించనుంది. 1 నుంచి 8 తరగతుల విద్యార్థులకు Class Room Based Assessment (సీబీఏ-3) నిర్వహిస్తారు. ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహించే సీబీఏ పరీక్షకు విద్యార్థులకు క్వశ్చన్ పేపర్‌తో పాటు ఓఎంఆర్ షీట్‌ను కూడా అందిస్తారు. ఇక ప్రభుత్వ పాఠశాలల్లోని ఒకటి నుంచి ఐదో తరగతుల విద్యార్థులకు అన్ని సబ్జెక్టులకు కలిపి ఒకటే ఓఎంఆర్ షీటును ఇవ్వనున్నారు. 6,7,8 తరగతులకు లాంగ్వేజ్ పరీక్షలకు ఒక ఓఎమ్మార్ షీట్, భాషేతర సబ్జెక్టుకు మరో ఓఎంఆర్ షీట్ ఇస్తారు. ప్రైవేటు పాఠశాలల్లోని విద్యార్థులకు ఓమ్మార్ షీట్ అందించరు. వారికి ప్రశ్నపత్రమే ఇస్తారు. సీబీఎస్ఈ పాఠశాలల్లోని 8,9 తరగతుల విద్యార్థుకలు ఏప్రిల్ 12వ తేదీన టోఫెల్ పరీక్షలు నిర్వహిస్తారు. (మిగతా 2లో)

## అనకాపల్లి సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తా



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా పార్లమెంట్ కార్యాలయంలో సోమవారం ఉదయం బిజెపి, తెలుగుదేశం, జనసేన ఉమ్మడి పార్లమెంట్ అభ్యర్థి సీఎం రమేష్ పార్లమెంట్ కార్యాలయానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముందుగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి విశ్వవిఖ్యాత నటసార్వభౌమ కీర్తిశేషులు నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు బుద్ధ నాగ జగదీశ్వరరావు ఆధ్వర్యంలో పట్టణ శాఖ అధ్యక్షులు డాక్టర్ కేకేవిఏ నారాయణ రావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో బిజెపి పార్లమెంట్ అభ్యర్థి సీఎం రమేష్ పరిచయ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సీఎం రమేష్ మాట్లాడుతూ తన విజయానికి తెలుగుదేశం పార్టీ సంపూర్ణ సహాయ సహకారాలు అందించాలని తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి పార్లమెంట్ అభ్యర్థిగా గెలిపించాలని, అనకాపల్లి సర్వతోముఖ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని కార్యకర్తలకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అంతకు ముందు నాగ జగదీష్ మాట్లాడుతూ సీఎం రమేష్ రాజ్యసభ సభ్యులుగా తెలుగుదేశం పార్టీలో ఉన్నారని కడప జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తూ తెలుగుదేశం పార్టీకి విశేషమైన సేవలందించారని రాజకీయ కారణాల దృష్ట్యా బిజెపిలోకి వెళ్లినప్పటికీ రాష్ట్ర శ్రేయస్సును కోరుకున్నారని అటువంటి వ్యక్తిని మనము గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని నాగ జగదీష్ అన్నారు. సభాధ్యక్షులు డాక్టర్ నారాయణరావు మాట్లాడుతూ ఈ ఎన్నికలు చాలా అత్యంత కీలకమైన మని సైకో జగన్ రెడ్డి ఓడించాలని కార్యకర్తలు భేషజాలకు పోకుండా అందరం సంఘటితంగా పనిచేసే ఎమ్మెల్యే ఎంపీ అభ్యర్థులు కొణతాల రామకృష్ణ, సీఎం రమేష్‌లను గెలిపించుకోవాలని పార్టీ శ్రేణులను కోరారు. ఈ కార్యక్రమంలో మాదంశెట్టి చిన్న తల్లి, మాధంశెట్టి నీలబాబు, కుప్పిలి జగన్మోహన్, బోడి వెంకట్రావు, బొడ్డేడ మురళి, మల్ల గణేష్, దొడ్డి జగదీష్, దాడి వీర వెంకట అప్పారావు, కర్రి మల్లేశ్వరరావు, పీలా రమణారావు, మల్ల రామకృష్ణ, సబ్బవరపు గణేష్, బొడ్డేడ సూకరాజు, వీపు రాజు, కాంద్రేగుల సురేష్, సాలాపు నాయుడు, శంకర్ల పద్మలత, విల్లూరి రమణబాబు, కాంద్రేగుల రవీంద్ర, చదరం శివ, (మిగతా 2లో)

## పేదలకు పింఛన్లు ఇప్పించే వరకు టీడీపీ నేతలు వదలొద్దు



ఎన్నికల కోడ్ ప్రభావంతో ఏపీలో పెన్షన్ల అందజేత ఆలస్యం అయింది. పింఛన్ల పంపిణీకి వాలంటీర్లను దూరంగా ఉంచాలని ఈసీ ఆదేశాలు జారీ చేయడమే అందుకు కారణం.

పేదలకు పెన్షన్లు అందకుండా చేసింది టీడీపీ నేతలే అని వైసీపీ నేతలు ఆరోపిస్తుండగా, ఈసీ ఆదేశాల గురించి తెలిసి కూడా పెన్షన్లు అందించేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకుండా వైసీపీ కావాలనే ఆలస్యం చేస్తోందని టీడీపీ నేతలు ఎదురుదాడి చేస్తున్నారు.

ఈ నేపథ్యంలో, టీడీపీ అధినేత చంద్రబాబు స్పందించారు. టీడీపీ నేతలు, బూత్ లెవల్ కార్యకర్తలతో చంద్రబాబు ఈ మధ్యాహ్నం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ తన రాజకీయ స్వార్థం కోసం జగన్ పింఛన్ లబ్ధిదారుల పొట్టకొట్టారని మండిపడ్డారు. టీడీపీ అధికారంలోకి రాగానే రూ.4 వేల పెన్షన్ ఇస్తామని పునరుద్ఘాటించారు. ఈ రెండు నెలలు ఎవరికైనా పెన్షన్ అందకపోతే, తాము వచ్చాక అది కూడా కలిపి ఇస్తామని స్పష్టం చేశారు.

అధికారం నుంచి దిగిపోతూ కూడా పైశాచికత్వం ప్రదర్శిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదలకు పింఛన్లు ఇప్పించేంత వరకు టీడీపీ నేతలు వదలొద్దని చంద్రబాబు కర్తవ్య బోధ చేశారు. జిల్లా కలెక్టర్లను కలిసి పెన్షన్ ఇళ్ల వద్దే అందేలా చూడాలని సూచించారు.

టీడీపీ ప్రభుత్వం వచ్చాక (మిగతా 2లో)

## లోయలో పడిన బస్సు : 45 మంది మృతి



దక్షిణాఫ్రికాలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ప్రయాణికులతో వెళుతున్న బస్సు వంతెనపై నుంచి అదుపుతప్పి లోయలో పడిపోయింది. ఈ ఘటనలో 45 మంది మృతిచెందారు. 8 ఏళ్ల బాలిక ప్రాణాలతో బయటపడింది. ఈస్టర్ పండుగ కోసం చర్చికి వెళుతుండగా ఈ ఘటన జరిగింది. 165 అడుగుల లోతులో బస్సు పడడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగినట్లు అధికారులు తెలిపారు. వెంటనే సహాయ చర్యలు చేపట్టినట్లు స్థానిక రవాణా శాఖ పేర్కొంది. మొత్తం 46 మందితో ప్రయాణికులతో బస్సు బోట్స్‌వానా నుంచి మోరియాకు బయలుదేరింది. కొండపై నిర్మించిన వంతెన మూలమలుపు వద్ద అదుపుతప్పడంతో బస్సు లోయలో పడింది. బస్సు డ్రైవర్ సైతం చనిపోగా, ప్రాణాలతో బతికున్న బాలికను సమీప ఆసుపత్రికి తరలించారు. బాలిక పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. సహాయక చర్యలు కొనసాగుతున్నాయని, కొన్ని మృతదేహాలు గుర్తించలేనంతగా మంటల్లో కాలిపోయినట్లు అధికారులు పేర్కొన్నారు. ఘటన వివరాలను బోట్స్‌వానా అధ్యక్షుడితో దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రమఫోసా పంచుకున్నారు. మృతుల కుటుంబాలకు ఇరుదేశాల అధ్యక్షులు సానుభూతి తెలిపారు. ఈస్టర్ వీకెండ్ నేపథ్యంలో వంతెనపై వీపరీతమైన ట్రాఫిక్ ఉంటుందని స్థానిక యంత్రాంగం తెలిపింది. ప్రయాణికులు వెళ్లాలనుకున్న జియాన్ చర్చ్ ఆ దేశంలో ఉన్న పెద్ద చర్చిల్లో ఒకటి.

విలేఖరులు కావలెను
విశాఖపట్నం నుండి 33 ఏళ్లుగా
ప్రచురితమవుతున్న ఒక తెలుగు
దినపత్రికకు కాంట్రాక్టు పద్ధతిపై
విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం,
తూర్పు మరియు పశ్చిమ గోదావరి జిల్లాలలో అన్ని
పట్టణములలోను కష్టపడి, సొంతంగా వార్తలు,
విశ్లేషణలు, వాయగలిగిన వారు
మీ బయోడేటాను
7013785256కు పంపగలరు.

## (మొదటి పేజీ తరువాయిలు)

### 10 ఏళ్లలో ఆర్‌బీఐ చర్యలు భేష్

కేవలం ట్రైలర్ మాత్రమేనని, భారత్‌ను ముందుకు తీసుకెళ్లడంలో చేయాల్సింది ఇంకా చాలా ఉందని అభిప్రాయపడ్డారు. కొవిడ్ ప్రభావంతో చాలా ఆర్థిక వ్యవస్థలు ఇబ్బంది పడితే భారత దేశ ఆర్థిక వ్యవస్థ మాత్రం సరికొత్త రికార్డులను నెలకొల్పిందని గుర్తు చేశారు. ముఖ్యంగా ద్రవ్యోల్బణం కట్టడిలో ఆర్‌బీఐ బాగా పనిచేసిందని కితాబిచ్చారు.

### జగన్ అక్రమాస్తుల కేసుల విచారణలో జాప్యమెందుకు?

విచారణలో జాప్యం జరగకూడదని జస్టిస్ సంజీవ్ ఖన్నా అన్నారు. బెయిల్ రద్దు, కేసు విచారణ తెలంగాణ నుంచి మరో రాష్ట్రానికి బదిలీ పిటిషన్లను కలిపే విచారణ చేపడతామని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. తదుపరి విచారణను ఆగస్టు 5 నుంచి ప్రారంభమయ్యే వారానికి వాయిదా వేసింది.

### చంద్రబాబు వల్లనే పింఛను ఇక్కట్లు

క్షమించడు. వృద్ధులు, వికలాంగుల కు ఏమీ సమాధానం చెబుతారు.

మానవత్వం ఉండొద్దా? ఆలోచన చేయాలి. సరిదిద్దు కోవడానికి కూడా అవకాశం లేదు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయండి అని నంగనాచి లాగా లేఖలు రాయడం, సచివాలయం ఉద్యోగులని నియమించినది జగన్ మోహన్ రెడ్డి మరి వాళ్ళు మా మనుషులే కదా. వాలంటీర్లు మీద బురద చల్లి, ఆడపిల్లలని ఎత్తుకు పోతారు అని చెప్పి తర్వాత నాలుక కరుచుకున్నారు. విలేకరులయినా కూడా తప్పు చేస్తే చట్టం తన పని తాను చేసుకు పోతోంది. చంద్రబాబు నాయుడు దుర్బిద్ధి వలన, నిమ్మగడ్డ రమేష్ కుమార్ చేసే పనులు వలన పేదలు ఇబ్బందులు పడుతున్నారు' అని విచారం వ్యక్తం చేశారు.

### ఏప్రిల్ 6 నుంచి ఏపీ ప్రభుత్వ పాఠశాలల్లో సమ్మెటివ్-2 పరీక్షలు

పరీక్షల తర్వాత ఏప్రిల్ 22న పేరెంట్స్ మీటింగ్ నిర్వహిస్తారు. ఈ మీటింగ్‌లో విద్యార్థుల పురోగతిని తల్లిదండ్రులకు వివరిస్తారు.

ఏప్రిల్ 7న తెలంగాణ మోడల్ పాఠశాలల్లో ఎంట్రన్స్ టెస్ట్

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మోడల్ పాఠశాలల్లో 2024-25 విద్యా సంవత్సరానికి గానూ ఆరో తరగతిలో ప్రవేశాలకు ఈ నెల 7వ తేదీన ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు విద్యాశాఖ ఓ ప్రకటనలో తెలిపింది. ఏప్రిల్ 7వ తేదీన ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఆరో తగరతి ప్రవేశ పరీక్ష నిర్వహిస్తామని, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు 7 నుంచి 10వ తరగతి వరకు ప్రవేశాల కోసం పరీక్షలు నిర్వహిస్తామని వివరించింది. కాగా ఈ ఏడాది మోడల్ స్కూళ్లలో అడ్మిషన్లకు ప్రవేశ పరీక్ష రాసేందుకు రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 62,983 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారు. ఎంట్రన్స్ టెస్టుకు సంబంధించిన హాల్ టికెట్లు ఈ రోజు నుంచి అధికారిక వెబ్‌సైట్ నుంచి డైన్‌లోడ్ చేసుకోవచ్చని పేర్కొంది.

### అనకాపల్లి సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తా

పాలిమేర నాయుడు, దూలం ప్రసాదు ,విల్లూరు సత్తిబాబు రేబాక లోవరాజు చింతపల్లి కృష్ణ సూరిశెట్టి బల్లమ్మ కోరుకొండ అప్పారావు రామోజు శ్యాంసుందర్ మామిడి చిన్నారావు గుడాల సత్యనారాయణ పూడి త్రినాథ దాడి వాసు పోలమరశెట్టి చందు , అనకాపల్లి కసింకోట మండలం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### పేదలకు పింఛన్లు ఇప్పించే వరకు టీడీపీ నేతలు వదలొద్దు

కూడా వాలంటీర్లను కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. తటస్థంగా పనిచేసే వాలంటీర్లకు ఎలాంటి ఇబ్బంది ఉండదని, వాలంటీర్లకు స్కిల్ డెవలప్ మెంట్ శిక్షణతో మెరుగైన జీతం వచ్చేలా చేస్తామని చంద్రబాబు భరోసా ఇచ్చే ప్రయత్నం చేశారు. ప్రజాక్షేత్రంలో జగన్‌ను దోషిగా నిలబెట్టాలని పిలుపునిచ్చారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చాక కూడా జగన్ కాంట్రాక్టర్లకు రూ.13 వేల కోట్లు దోచిపెట్టారని ఆరోపించారు. గత 15 రోజుల్లో ఎవరికెంత బిల్లులు ఇచ్చారో ప్రకటించాలని డిమాండ్ చేశారు.

### ఫ్రెండ్షిప్ కప్పు విజేత డాల్ఫిన్ డాన్స్ జట్టు



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఫ్రెండ్షిప్ కప్ కోసం గత మూడు రోజులుగా విశాఖ రైల్వే గ్రౌండ్స్ లో నిర్వహించిన విశాఖ కళాకారుల క్రికెట్ టోర్నమెంట్‌లో క్యాలు జనార్ధన్ కెప్టెన్సీలో డాల్ఫిన్ డాన్స్ జట్టు విజేతగా రెండవసారి ట్రోఫీ గెలిచింది. రన్నరప్‌గా అజ్గర్ ఆలీ కెప్టెన్సీ నిర్వహించిన సింహగిరి 11 నిలిచింది. మహిళా కళాకారిణిలకు నిర్వహించిన మ్యాచ్లో శివ జ్యోతి టీమ్ సంధ్యా ప్రియదర్శిని టీమ్ పై విజయం సాధించి ట్రోఫీ కైవసం చేసుకున్నారు. పీచు బాల్ తో ఆడిన ఎగ్జిబిషన్ మ్యాచ్‌కు లీడర్ పత్రిక అధినేత వి.వి.రమణ మూర్తి విశిష్ట అతిథిగా హాజరయ్యారు. అనంతరం ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఉపకార గ్రూప్ అధినేత, ప్రముఖ సినీ నిర్మాత కంచర్ల అచ్యుత రావు, పైడా విద్యాసంస్థల అధినేత పైడా కృష్ణ ప్రసాద్‌లు విజేతలకు టోఫీలను అందజేస్తూ మూడు రోజులు పాటు ఎన్నో వ్యయ ప్రయాసలు కోర్చి కళాకారుల ఐక్యత, అభివృద్ధి కోసం సత్సంకల్పంతో టోర్నమెంట్‌ను హైదరాబాద్, విశాఖకు చెందిన సినీ టీవీ రంగస్థల కళాకారులతో అత్యంత విజయవంతంగా నిర్వహించిన సత్జీత్ క్రియేషన్స్ అధినేత టీవీ9 గణేష్ని శ్రీ విష్ణు స్కూల్స్ మేనేజింగ్ డైరెక్టర్ రెడ్డెమ్ యాదకుమార్‌ను అభినందిస్తూ విదేశాలలో కూడా ఇటువంటి టోర్నమెంట్లు నిర్వహించాలని కోరారు. మరొక అతిథి విశాఖ మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ మాట్లాడుతూ కళాకారులు సమాజ వికాసానికి ఎంతో అవసరమని వారి ప్రాధాన్యతను తెలియజేస్తూ విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు. మూడు రోజులు పాటు నిర్వహించిన ఈ టోర్నమెంట్‌కు లిమ్కా బుక్ రికార్డు హోల్డర్ వేముల భాస్కరాచారి ఆద్యంతం వ్యాఖ్యాతగా వ్యవహరించగా, కామెంటేటర్లుగా రేడియో జాకి బబ్లూ, కరకవలస భాస్కర్, అంపైర్లుగా భాస్కర్, అజయ్ వ్యవహరించారు. కళాకారుల ఆటపాటల మధ్య సాగిన ముగింపు సభలో కుమారి మౌనిక నేతృత్వంలో నృత్య భారతి డాన్స్ అకాడమీ చిన్నారులు, కుమారి వైష్ణవి ప్రదర్శించిన సాంప్రదాయ నృత్యాలు, కుమారి సాత్విక వెస్టర్న్ డాన్స్, అడవిరాజు దేశభక్తి నృత్యం, స్వర్ణ, కళాకారులకు టీవీ9 గణేష్, యాదకుమార్‌లు ప్రతీఒక్కరికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

## 56వ వార్డులో ఆత్మీయ ప్రచారం



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): సోమవారం విశాఖపట్టణం 56వ వార్డు ఇన్‌చార్జి ఆడారి శ్రీను ఆధ్వర్యంలో వైసిపి విశాఖ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ సతీమణి ఆడారి మాలతి, పేడాడ రమణికుమారి ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా విశాఖ పశ్చిమ నియోజకవర్గం 56వార్డు పరిధిలో కంచరపాలెం పైడిమాంబ కాలనీ ప్రాంతంలో ఇంటింటా ప్రచారం చేసారు. ఈ మేరకు ప్రజలతో కొంతసేపు ముచ్చటించారు. రానున్న ఎన్నికల్లో మద్దతు తెలిపి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంఛార్జ్ కుమార్, రాష్ట్ర, పార్లమెంట్, సిటీ నాయకులు, సీనియర్ నాయకులు, వార్డు అధ్యక్షులు, రాష్ట్ర మరియు బిసి కార్పొరేషన్ చైర్మన్, డైరెక్టర్లు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, సభ్యులు, బూత్ కన్వీనర్లు, సభ్యులు, సచివాలయం కన్వీనర్లు, గృహ సారథులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

మంగళవారం 02-04-2024
శోభకృత్ నామ సంవత్సరము
ఉత్తరాయణం, శిశిర ఋతువు
ఫాల్గుణమాసం

పంచాంగం

| | |
|---|---|
| తిథి | : బ. అష్టమి ప. 03.20 |
| నక్షత్రం | : పూర్వాషాఢ రా. 06.36 |
| వర్జ్యం | : రా. 02.18 ల 03.49 |

విశాఖ సమాచారమ్
ప్రతులకు, ప్రకటనలకు
సెల్: 9393949345,
8247526179

## వేసవి తాపానికి ఆయుర్వేద చిట్కాలు

పార్వతీపురం/సీతానగరం, (విశాఖ సమాచారమ్): వేసవికాలంలో వడదెబ్బకు గురికాకుండా ఆయుర్వేదంతో మంచి ఉపశమనం కలుగుతుందని బూర్జ, ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ టి. హేమాక్షి అన్నారు. ఈ సందర్భంగా ఆమె ఆసుపత్రిలో మాట్లాడుతూ ప్రస్తుత వేసవి తరుణంలో బయట ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయని, అనుగుణంగా తగు జాగ్రత్తలు తీసుకోని యెడల వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఉందని, శరీరం నీటి శాతాన్ని కోల్పోతుందని అన్నారు. వీటికి గురికాకుండా ఉండేందుకు ఆయుర్వేద ఔషధాలు మరియు ఇంటి వద్ద చేసుకోగలిగే కొన్ని ఆయుర్వేద చిట్కాలతో ఉపశమనాన్ని పొందవచ్చును అని అన్నారు. సబ్జాగింజలు నానబెట్టి, నిమ్మరసం కలిపి అందులో కొంచెం కండ శర్కర వేసి త్రాగాలి. మజ్జిగలో జీలకర్ర పొడి చిటికెడు, కొంచం బ్లాక్ సాల్ట్ కలిపి తీసుకోవాలి. వట్టివేరు(ఉశీర)పొడిచేసి అందులో



కొద్దిగా ధనియాలు పొడి కలిపి కషాయం కాచి, కండ శర్కర కలిపి తీసుకోవాలి. శతావరి (పిల్లి పీచర) వేర్లు పొడి పాలలో కలిపి తీసుకున్న ఉపశమన కలుగుతుంది. అతి మధురం అర చెంచా ఒక గ్లాసు నీటిలో కలిపి త్రాగాలి మధుమేహం ఉన్నవారు బెల్లం కాని, తాటి బెల్లం కాని ఉపయోగించవచ్చు అని అన్నారు. ఉసిరిక పొడర్‌లో గుంటగలగర ఆకు,పెరుగు కలిపి తలకి పట్టించి గంట తర్వాత స్నానం చేయాలి. దోసకాయ రసం ముఖం, చర్మంపై పూతగా వేసుకున్న ఎండకి పొడి బారకుండా ఉంటుంది. అదే విధంగా ఆహారం విషయానికి వస్తే ఈ వేసవిలో ఎక్కువగా శాఖాహారం తీసుకోవాలని, తాజా ఆకుకూరలు, కీర దోస, పుచ్చకాయ వంటి నీటి శాతం అధికంగా ఉండే వాటిని తీసుకోవాలన్నారు. వేపుడు పదార్థాలు, నూనె వంటలు బాగా తగ్గించుకోవాలి. పిల్లలను బయట ఫాస్ట్ ఫుడ్స్, చిరు తినుబండారాలకు సాధ్యమైనంత దూరంగా ఉంచాలని హితవు పలికారు. కాటన్, లేత రంగు, తేలిక పాటి దుస్తులు ధరించాలన్నారు. ఆసుపత్రిలో ఆయుర్వేద ఔషధాలు చందనాసవ, ఉశీరాసవ, ధాన్య పంచక కషాయం, షడంగ పానీయం మొదలగునవి వేసవి తాపానికి ఉపశమనం కలిగిస్తాయని అన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉంటూ వైద్యుల సూచనలు పాటిస్తూ ఎండ తీవ్రతకు గురికాకుండా జాగ్రత్తలు పాటించాలని డాక్టర్ హేమాక్షి కోరారు.

## విశాఖపట్నం చరిత్ర



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): స్వాతంత్ర్యం రాక ముందు భారతదేశంలో ఉన్న ఒకే ఒక్క జిల్లా. విశాఖపట్నం.

260 బి.సి- అశోక చక్రవర్తి కళింగ యుద్ధంలో కళింగ దేశాన్ని జయించాడు. విశాఖపట్టణం అప్పుడు, కళింగ దేశంలో ఒక భాగంగా ఉండేది.

13 ఎ.డి - సింహాచలం దేవస్థానం నిర్మాణం జరిగింది.

208 ఎ.డి - చంద్ర శ్రీ శాతకర్ణి విశాఖ ప్రాంతాన్ని పాలించిన రాజు.

1515ఎ.డి - ఆంధ్రభోజుడు శ్రీకృష్ణ దేవరాయలు విశాల సామ్రాజ్యంలో, విశాఖప్రాంతం ఒక భాగం. ఆయన పాలనా కాలంలో, సింహాచలాన్ని పలు మార్లు దర్శించి, పచ్చల పతకాన్ని, మరికొన్ని నగలను బహూకరించినట్లు శాసనాలు ఉన్నాయి. ఈ పచ్చల పతకాన్ని గజ్జెల ప్రసాద్ అనే స్టూవర్టుపురం గజదొంగ, దొంగతనం చేసాడు. దొంగ దొరికాడు. కానీ, పచ్చల పతకంలోని పచ్చలు కొంచెం విరిగాయి.

1515లో రాయలు కొండవీడును ముట్టడించాడు. కొండవీడు 1454 నుండి గజపతుల ఆధీనంలో ఉంది. ఇదే సమయంలో ప్రతాపరుద్ర గజపతి కృష్ణానది ఉత్తర భాగమున పెద్ద సైన్యంతో విడిదిచేశాడు. ఈ యుద్ధమున రాయలు విజయం సాధించాడు. తరువాత రాయలు కొండవీడును అరవై రోజులు పోరాడి 1515 జూన్ 6న స్వాధీనం చేసుకున్నాడు.

కొండవీడు నుండి కటకం వరకు కొండవీడు తరువాత శ్రీకృష్ణదేవరాయల దిగ్విజయ యాత్ర ఇలా సాగింది.

అద్దంకి, కేతవరం, అమ్మనబ్రోలు, నాగార్జున కొండ, బెల్లంకొండ దుర్గాలను స్వాధీనం చేసుకున్నాడు.

విజయవాడ సమీపాన ఉన్న కొండపల్లి దుర్గమును రెండునెలలు పోరాడి స్వాధీనం చేసుకున్నాడు.

అనంతగిరి, ఉర్లుగొండ, ఉండ్రుగొండ, అరసవిల్లి, చిట్యాల, నల్లగొండ మొదలైన దుర్గాలను జయించాడు.

కోనసీమ, జమ్మిలోయ, కోరాము, రాజమహేంద్రవరములను జయించాడు.

మాడుగుల, వడ్డాది, సింహాచలములను స్వాధీనం చేసుకొని సింహాచల నరసింహ స్వామిని పూజించి అనేక దాన ధర్మాలు చేసాడు.

కటకం పైకి దండెత్తి ప్రతాపరుద్ర గజపతిని ఓడించి అతని కుమార్తె తుక్కా దేవిని వివాహమాడాడు.

ఈ విజయ పరంపరలకు గుర్తుగా, పొట్నూరు దగ్గర, శ్రీకృష్ణదేవరాయలు విజయస్తంభాన్ని నిర్మించాడు.

ఈ దిగ్విజయ యాత్ర తరువాత రాయలు 1516లో రాజధానికి తిరిగి వచ్చాడు.

16వ శతాబ్దం మధ్య కాలంలో, ఈస్ట్ ఇండియా కంపెనీ ఇక్కడికి దగ్గరలో ఉన్న విజయనగరంలో ఒక కర్మాగారం నిర్మించారు.

1689 - ఈ కర్మాగారాన్ని మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు సైన్యం ఆక్రమించింది.

1735 - డచ్ దేశీయుల నివాసాలు ఏర్పడ్డాయి. వీరి సమాధులు భీమునిపట్నంలో ఉన్నాయి.

1765 - మొఘల్ సామ్రాజ్య పతనం తరువాత, ఉత్తర సర్కారు ప్రాంతాన్ని (విశాఖపట్టణం అందులో ఒక భాగం) ఈస్ట్ ఇండియా కంపెనీ కి దత్తత ఇచ్చారు. అప్పటి నుంచే ఈ ప్రాంతాన్ని 'సర్కారు' అని 'సర్కారులి జిల్లాలు' అని పిలవటం మొదలైంది. ఆ సమయంలో, ఇంగ్లీషువారు నివసించటం (కాలనీ) మొదలైంది. ఆ ప్రాంతాన్ని, వన్ టౌన్ ఏరియాలో ఉన్న 'సోల్జియర్ పేట'గా పిలుస్తారు. ఇప్పటికీ, అక్కడ 'ఆంగ్లో ఇండియన్లు' ఎక్కువగా నివసిస్తున్నారు.

10 జూలై 1831- ఏనుగుల వీరాస్వామయ్య తన పర్యటనలో భాగంగా కాశీ నుంచి తిరుగుప్రయాణంలో విశాఖపట్టణం పరిసర గ్రామాలలో తిరిగాడు. ఆ పరిసర గ్రామాలు విజయనగరం, ఆలమంద, సబ్బవరం, సింహాచలము, కశింకోట, అనకాపల్లి, యలమంచిలి, దివ్యల, నక్కపల్లి, ఉపమాక, తుని, నాగలాపల్లి, యానాం, నీలపల్లి, ఇంజరము, మాదయ పాళెము, ఉప్పాడ.

1804 సెప్టెంబర్ విశాఖపట్టణం జిల్లా మొట్టమొదటగా ఏర్పడింది. (1803 అని కూడా అంటారు). 1947లో స్వాతంత్ర్యం వచ్చేనాటికి, భారతదేశంలో ఉన్న ఒకే ఒక్క పెద్ద జిల్లా విశాఖపట్టణం జిల్లా అందుకే ఈ పెద్ద జిల్లా శ్రీకాకుళం, విశాఖపట్టణం, విజయనగరం జిల్లాలుగా విడదీసారు.

1847 సెయింట్ అలోసియస్ ఆంగ్లో ఇండియన్ ఉన్నత పాఠశాల, విశాఖపట్టణం జిల్లాలోనే, అత్యంత ప్రాచీనమైన పాఠశాల. అంతేకాదు, దేశంలోని అత్యంత ప్రాచీనమైన పాఠశాల. విశాఖపట్టణంలోని పాత నగరం (ఒన్ టౌన్ ప్రాంతం)లో ఉంది. ఇండియన్ కౌన్సిల్ అఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (ఐ.సి.ఎస్.ఇ) కి అనుబంధమైన పాఠశాల.

1902 - ఆంధ్ర వైద్య కళాశాలను స్థాపించారు. ఈ వైద్య విద్యార్థులకు కింగ్ జార్జి ఆసుపత్రిలో శిక్షణ ఇస్తారు.

1904 - మద్రాసు నుంచి కలకత్తా వరకు విశాఖపట్టణము (నాడు వైజాగ్ పటేంగా ఇంగ్లీషు వాడు పలికే వాడు) మీదుగా రైలు దారిని (రైల్వే) ప్రారంభించారు.

1907 - బ్రిటిష్ పురాతత్వశాస్త్రవేత్త, అలెగ్జాండర్ రీ, 2000 సంవత్సరాల నాటి బౌద్ధుల కాలంనాటి శిథిలాలను, విశాఖపట్టణానికి 40 కి.మీ దూరంలో ఉన్న శంకరం గురించి వెల్లడించాడు. అక్కడి ప్రజలు, ఆ ప్రాంతాన్ని బొజ్జన్నకొండ అంటారు.

7 అక్టోబరు 1933 - విశాఖపట్టణం (వైజాగ్ పటేం పోర్టు) పోర్టును స్థాపించారు.

6 ఏప్రిల్ 1941 - జపాన్ వారి యుద్ధ విమానాలు విశాఖపట్టణం మీద బాంబులు వేసాయి. ఎవరూ మరణించ లేదు. ఆ భయంతో, విశాఖ వాసులు కొందరు ఇళ్ళు తక్కువ ధరకు అమ్ముకుని విశాఖ వదిలి పోయారు. భయంలేని వారు, ఆ ఇళ్ళను తక్కువ ధరకు కొనుక్కున్న సంగతి, ఆ నాటి తరంవారు కథలుగా చెప్పుతారు.

1947 - నేటి తూర్పు నౌకాదళానికి పునాదిగా, 1947లో ఇంగ్లీషు వారు (రాయల్ నేవీ), ఆ నాడు బర్మాలో జరుగుతున్న యుద్ధానికి (రెండవ ప్రపంచ యుద్ధం) సహాయంగా, సరుకులు ఆయుధాలు, రవాణా చేయటానికి ఇక్కడ ఒక 'బేస్'ని స్థాపించారు. దాని పేరే హెచ్.ఎమ్.ఐ.ఎస్. సర్కార్స్ (హెర్ మెజెస్టీ ఇండియన్ షిప్ సర్కార్స్). నేడది ఐ.ఎన్.ఎస్. సర్కార్స్ (ఇండియన్ నేవల్ షిప్) గా పేరు మార్చుకుంది. ఆ నాడు ఇంగ్లీషు వారు వేసిన విత్తనం, నేడు తూర్పు తీరాన్ని అంతా రక్షించే 'తూర్పు నౌకా దళం' అనే వట వృక్షంగా ఎదిగింది.

1957 - డాల్ఫిన్స్ నోస్ పైన ఉన్న లైట్ హౌస్ (దీపస్తంభం) ని తిరిగి నిర్మిచారు.

1957 - కాల్టెక్స్ (అమెరికాలోని 'కాలిఫోర్నియా'లోని మొదటి కాల్, 'టెక్సాస్' రాష్ట్రంలో 'టెక్స్' కల్లిప 'కాల్టెక్స్'గా పేరు పెట్టారు.

ఈ కాల్టెక్స్‌ని నిర్మించటానికి, అక్కడ ఉండే మల్కాపురం అనే గ్రామాన్ని ఖాళీ చేయించి, నేటి హిందుస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ ఎదురుగా, రోడ్డు దాటిన తరువాత ప్రాంతంలో పునరావాసం కల్పించింది.

4 డిశంబరు 1971 - భారత నౌకాదళం కరాచీ నౌకాశ్రయం మీద బాంబుల దాడి జరిపి తుత్తునియలుగా చేసింది. ఈ సంఘటనకు ఆపరేషన్ ట్రైడెంట్ అని పేరు పెట్టారు. అప్పటినుంచి, డిశంబరు 4న నేవీ డే (నౌకాదళ దినోత్సవం) గా జరుపుకుంటున్నారు.

1976 - కాల్టెక్స్‌ని భారత ప్రభుత్వం జాతీయ కరణ చేసింది.

1976 - ఇంటర్నేషనల్ విజ్ఞాన శాస్త్రం కాంగ్రెస్ (ఐ.ఎస్.సి) కి ఆంధ్ర విశ్వవిద్యాలయం ఆతిథ్యం 1976లో ఒకసారి, 2008లో ఒకసారి ఇచ్చింది.

1978 - కాల్టెక్స్‌ని హిందుస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్లో కలిపి వేసారు.

1979 - విశాఖపట్టణం మునిసిపల్ కార్పొరేషనుగా ఎదిగింది.

1981 - విశాఖపట్టణం ఉక్కు కర్మాగారం తన ఉత్పత్తిని ప్రారంభించింది.

1985 - హిందుస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ మొదటిసారి విస్తరణ.

14 సెప్టెంబరు 1997 హిందుస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్లో పేలుడు జరిగి భారీ ఆస్తి నష్టం, ప్రాణ నష్టం జరిగింది. ఒక విచారకరమైన సంఘటన.

1999 - హిందుస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ రెండవసారి విస్తరణ.

2008 - ఇంటర్నేషనల్ విజ్ఞాన శాస్త్రం కాంగ్రెస్ (ఐ.ఎస్.సి) కి ఆంధ్ర విశ్వవిద్యాలయం ఆతిథ్యం 1976లో ఒకసారి, 2008లో ఒకసారి ఇచ్చింది.

2010 - హిందుస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ మూడవసారి విస్తరణ.

26 డిశంబర్ 2004 డిసెంబరు నాటి సునామీ దుర్ఘటన సందర్భంగా తీరప్రాంతంలో ఉన్నప్పటికీ, ఎండబెట్టిన చేపలు కొట్టుకొని పోవడం తప్పించి, విశాఖపట్నం ఏమంత దెబ్బ తినలేదు.

2014 లో హుద్ హుద్ తుపాన్ వచ్చి విశాఖ నగరం బాగా దెబ్బ తిన్నప్పటికి మరలా త్వరగా కోలుకుంది.

అంతే తప్ప, విశాఖపట్నం చాలా ప్రశాంత నగరం, సుందర నగరం. ఇలాంటి నగరం మనకు జిల్లా కావడం, మన అదృష్టం. మరొక్క సారి మన నగరానికి జై జైలు పలకండి.!

# విశాఖ సమాచారమ్

మంగళవారం 02-04-2024


## "గురువు" అత్యున్నతమైన పదం

"గురుర్బ్రహ్మ గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః
గురుః సాక్షాత్ పరంబ్రహ్మ
తస్మై శ్రీ గురవే నమః"

పై శ్లోకములో, "గురు బ్రహ్మ" అని చెప్పారు. రెండవ వాక్యంలో "మళ్ళీ పర బ్రహ్మ" అంటూ చెప్పారు. ఈ ఇద్దరు బ్రహ్మలకూ తేడా ఏమిటి? దీనికి జవాబు చాలామంది చెప్పలేము. అంతో ఇంతో కొంత వేదాంతశాస్త్రం చదివితే దీనికి జవాబు తెలుస్తుంది.

శంకరాచార్యులు పై సందర్భంలో ఇలా అంటారు.

" ఒక దీపం ఉజ్జ్వల కాంతితో వెలుగుతూ ఉంది. దానిపై ఒక కుండ బోర్లించబడి ఉంది. ఆ కుండకు కొన్ని రంధ్రాలున్నాయి. ఆ రంధ్రాల ద్వారా కొన్ని వెలుగు కిరణాలు బయటకు వస్తున్నాయి. ఆ వెలుగు కిరణాలే మన ఐదు ఇంద్రియాలు మనస్సుకు తెలియజేసే విషయాలు. వాటిని తెలుసుకున్న మనిషి ఓహో నాకు తెలుసు అనుకుంటున్నాడు."

(దక్షిణామూర్తి స్తోత్రం).

మనిషి చూపుకు కొన్ని పరిమితులున్నాయి. మనము ఒక పరిధి మేరకు ఉన్న కాంతిని మాత్రమే చూడగలమని సైన్సు చెబుతుంది. అలాగే శబ్దతరంగాల నిడివిలో అతిచిన్న భాగాన్నే చెవులు వినగలుగుతాయి. అలాగే మిగతా ఇంద్రియాలు కూడా. గబ్బిలాలకు అతీంద్రియ అవగాహన శక్తి ఉండడం చూస్తాం. అలాగే తుఫానులు, భూకంపాలు వచ్చినపుడు మనకంటే ముందు గాడిదలు సురక్షిత స్థానాలకు పరిగెడతాయి. దీన్నిబట్టి చూస్తే మనిషి ఇంద్రియాల ద్వారా తెలుసుకునే సత్యం అఖండమైన సత్యంలో అతిచిన్న భాగమే. ఇలా మొదలౌవుతుంది వేదాంతుల ఆత్మపరిశీలన.

మనకు త్రిమూర్తులైన బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు తెలుసు. బ్రహ్మ అంటే చతుర్ముఖ బ్రహ్మ, సరస్వతీదేవి భర్త, సృష్టికి కారణమైనవాడు. విష్ణువు అంటే వైకుంఠంలోనో లేక పాలసముద్రంలోనో లక్ష్మీదేవితో కనిపిస్తూ భూదేవిని పోషిస్తూ ఉండే దేవుడు. మహేశ్వరుడు అంటే కైలాసంలో పార్వతీదేవితో పాటు ప్రమథ గణాలతోపాటు ఉండి సృష్టి, స్థితుల తర్వాత ముఖ్యమైన ప్రపంచం లయకు కారణమైనవాడు. సాధారణంగా మనందరికీ ఇంతవరకూ తెలుసు. మరి " రెండో వాక్యంలోని బ్రహ్మ ఎవరని చెప్పాలి? "

ప్రపంచంలో అన్నికాలాల్లో ఉండేది ఒక్కటి, దాన్నే " సత్యం" అంటారు (మనం మామూలుగా కోర్టు పరిభాషలో వాడే సత్యం, అసత్యం కాదు). రెండోది " జ్ఞానం". ఇది విశ్వంలో అన్ని జీవుల్లో ఉన్న జ్ఞానానికీ మూలకారణమై ఉండాలి. మూడోది " అనంతం". అంటే ముగింపు లేనిది. దీన్నే ఉపనిషత్తులో "సత్యం, జ్ఞానం, అనంతం" అని చెప్తూ ఈ మూడింటినీ కలిపి "బ్రహ్మ" అన్నారు. ప్రతి వస్తువుకూ ఏదో ఒక పేరు ఉండాలి కాబట్టి ఈ తత్త్వాన్ని బ్రహ్మ అన్నారు. "సంస్కృతంలో 'బృంహ'- అంటే అన్నింటికంటే పెద్దది అనే మూలం నుంచి 'బ్రహ్మ' అనే పదం ఏర్పడింది"

ఈ బ్రహ్మ అనే తత్త్వం ఒక వ్యక్తి కానే కాదు, కేవలం ఒక "చైతన్యస్వరూపం" అని వేదాంతం చెబుతుంది.

పై శ్లోకంలో చెప్పిన చతుర్ముఖ బ్రహ్మ,- విష్ణువు, శివుడు ఈ చైతన్యంలో కన్పించే రూపాలే..... " సృష్టి, స్థితి, లయ" అనే ప్రక్రియలకి పురాణాల్లో మనం పెట్టుకున్న పేర్లే బ్రహ్మ, విష్ణువు, మహేశ్వరుడు. సృష్టి చేయడానికి "జ్ఞానం" అవసరం కావున ఆ జ్ఞానాన్నే సరస్వతి అన్నాం, ఆమెను బ్రహ్మగారి భార్య అన్నాం. ప్రపంచ పోషణకి వివిధ రకాల "సంపద" అవసరం, దీన్నే లక్ష్మీ అన్నాం. ఆమెను విష్ణువుకు భార్య అని చెప్పాం. అలాగే లయ అంటే ఈ సృష్టిని ముగించే "శక్తి." ఆ శక్తినే కాళి లేదా దుర్గ అన్నాం, పరమేశ్వరుణ్ణి భర్తగా చెప్పాం. ఈ భార్యాభర్తలు, సంసారాలు నిజానికి చైతన్యంలో ఏర్పడుతున్న వివిధ మార్పులకి మనం పెట్టుకున్న పేర్లు. గురువు ఇలాంటి చైతన్యం యొక్క జ్ఞానాన్ని మనకందించడం వల్ల గురువును పైవిధంగా ప్రశంసించడం మన సాంప్రదాయము.

## 60 వేల మెజార్టీతో విజయ్ కుమార్‌ని గెలిపించుకుంటాం



**అచ్యుతాపురం, (విశాఖ సమాచారమ్):** పార్టీలో విభేదాలున్నప్పటికి పొత్తును గౌరవిస్తూ తెదేపా జాతీయ అధ్యక్షులు, మాజీ సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలను అనుసరించి బీజేపీ, టిడిపి, జనసేన పార్టీల యలమంచిలి నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి సుందరపు విజయ్ కుమార్‌ను సుమారు 60వేల మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిపించుకుం టామని యలమంచిలి తెదేపా నేత, జిల్లా మత్స్యపారిశ్రామిక సహకార సంఘ మాజీ చైర్మన్, జిల్లా కేంద్ర సహకార బ్యాంకు మాజీ డైరెక్టర్, వివేక్ గనగళ్ళ అన్నారు. వివేక్ ఆధ్వర్యంలో సోమవారం సుందరపు విజయ్ కుమార్‌ను అచ్యుతాపురంలో గల ఆయన నివాసంలో రాంబిల్లి మండల తెదేపా నేతలు జెడ్ చింతువ మాజీ ఎంపీటీసీ మైలపల్లి దేముడు, లోవ-పాలెం మత్స్య సహకార సంఘం మాజీ అధ్యక్షులు చెల్లూరి రమణ, జెడ్ చింతువ, తెదేపా సీనియర్ నేత గనగళ్ళ మశేనురావు, రాంబిల్లి మండల తెదేపా నేతలు మైలపల్లి పైడిరాజు, చోడిపల్లి గంగరాజు, ఆటో యూనియన్ నాయకుడు సి హెచ్ రమణ, వెంకటాపురం పంచాయతీ తెదేపా యువనేత కిల్లాడి వెంకట అప్పారావులు ఆత్మీయంగా కలిశారు. ఈ సందర్భంగా ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి జనసేన పార్టీకి చెందిన సుందరపు విజయ్ కుమార్‌ను శాలువాతో సన్మానించారు. అనంతరం వివేక్ మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలను అనుసరిస్తూ సుందరపు విజయ్‌ని యలమంచిలి చరిత్రలో కనీ-వినీ ఎరుగని విధంగా 60 వేల పైచిలుకు మెజారిటీతో గెలిపించుకుంటామని ఆశాభావం వ్యక్తం చేశారు. నాడు టీడీపిలో ఉన్నా నేడు జనసేనలో ఉన్నప్పటికీ పదవులేమి లేకపోయినా నియోజకవర్గములో గల ప్రతీ సమస్యపై సుందరపు తనదైన శైలిలో పోరాటం చేసి బాధితులకు న్యాయం జరిగేలా కృషి చేశారన్నారు. ఇలాంటి తరుణంలో కూటమి పెద్దలు ఆయన శ్రమ,అంకితభావాన్ని గుర్తించి ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించడం శుభపరిణామమని నియోజకవర్గ అభివృద్ధి కోసం విజయ్ కుమార్‌ను గెలిపించుకోవాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందన్నారు.

సుందరపు విజయ్ కుమార్ విజయానికి శక్తి వంచన లేకుండా కృషి చేసి, కురుక్షేత్ర సంగ్రామంలో ప్రజాస్వామ్య పంథాలో రాజీలేని పోరాటానికి సంసిద్ధమన్నారు.

## రణబీర్ కపూర్ మరియు రష్మిక మందన్నతో కలిసి సూపర్-డూపర్ సమ్మర్ క్యాంపెయిన్‌ను ఆవిష్కరించిన 7యూపీ®

**ఇండియా, (విశాఖ సమాచారమ్):** వేసవి రిఫ్రెష్‌మెంట్‌ను నూతన శిఖరాలకు తీసుకెళ్లే ప్రయత్నంలో, 7యూపీ® బ్రాండ్ అంబాసిడర్‌లు రణబీర్ కపూర్ మరియు రష్మిక మందన్న నటించిన తాజా ప్రచారాన్ని విడుదల చేసింది . 'సూపర్ డూపర్ రిఫ్రెషర్' యొక్క చైతన్యాన్ని ప్రతిధ్వనిస్తూ, తాజా ప్రచారం రెండు ఉత్సాహభరితమైన బ్రాండ్ చిత్రాలను ఆవిష్కరించింది. ఉక్క బోతగా ఉండే వేసవి రోజులలో తాజాదనం పొందడానికి 7యూపీ®ని మొదటి ఎంపికలా ఉండేలా ఇవి రూపొందించబడినవి, ఈ చలనచిత్రాలు వినోదం, పునరుజ్జీవన వేడుకల్లా ఉండటం తో పాటుగా ప్రతి క్షణాన్ని ఉత్తేజపరిచే అనుభవంగా మారుస్తాయి.

ఈ చిత్రాలు ఒక చల్లని విశ్రాంతి యొక్క స్ఫూర్తిని సంగ్రహించేలా రూపొందించబడ్డాయి, ప్రతి సిప్ సాధారణమైన వాటికి మించిన రిఫ్రెష్‌మెంట్‌కు వాగ్దానం చేస్తుంది. ఉల్లాసభరితమైన అంశాలను నింపడం ద్వారా, ఈ బ్రాండ్ తమ ప్రేక్షకులతో లోతైన సంబంధాన్ని ఏర్పరచుకోవడానికి ప్రయత్నిస్తుంది, అత్యుత్తమ రిఫ్రెష్‌మెంట్ అనుభవం కోసం ఆరాటపడే వారికి 7యూపీ®ని ప్రాధాన్యత ఎంపికగా చేస్తుంది.

మొదటి చిత్రం ప్రారంభ సన్నివేశంలో రణబీర్ కపూర్ అసాధారణమైన వస్త్రధారణతో, 7యూపీ® బాటిళ్ల స్టాక్‌ల మధ్య, తన ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించడానికి ఉత్సాహంగా "ఖండాలా జలపాతం" అని అరుస్తూ కనిపిస్తాడు . ఈ విచిత్రమైన దృశ్యాన్ని చూసిన రష్మిక మందన్న, అతని అతిశయోక్తి వాదనల కోసం అతనిని మందలించటంతో పాటుగా ఖండాలా జలపాతం అక్కడ నుంచి చాలా దూరంలో ఉందని ఎందుకు ఇలా చెబుతున్నావని ప్రశ్నిస్తుంది. ప్రతిస్పందనగా, రణబీర్ ఆత్మవిశ్వాసంతో 7యూపీ® బాటిళ్లతో నిండిన రిఫ్రిజిరేటర్ దగ్గరకు వెళ్లి, చల్లగా ఉన్న ఒక బాటిల్ ను తిరిగి తీసుకుంటాడు మరియు అతని చమత్కారమైన పద్ధతిలో 7యూపీ® సూచించే తక్షణ రిఫ్రెష్‌మెంట్‌ను తాగమని సూచించాడు. రష్మిక చల్లబడిన 7యూపీ® బాటిల్ నుండి గల్ప్ తీసుకుంటుంది, మరియు అందరినీ ఆశ్చర్యపరిచే విధంగా, ఖండాలా జలపాతం అతిశయోక్తి అనిపించేలా జలపాతం వలె ఆమెను చేరుకుంటుంది, ఆమె సూపర్-డూపర్ రిఫ్రెష్‌గా మారినట్లుగా కనిపిస్తుంది, 'సూపర్-డూపర్ రిఫ్రెషర్' అనే 7యూపీ® యొక్క అత్యుత్తమ హోదాను పునరుద్ఘాటిస్తుంది.

అదేవిధంగా, మరో చిత్రం లో కారు చెడిపోవటంతో ఎడారిలో ఉండిపోతుంది రష్మిక. రణబీర్ కపూర్ అటుగా వస్తూ, ఎడారిని "గోవా బీచ్"గా తన చమత్కారమైన చేష్టలతో చెబుతాడు. సందేహాస్పదంగా, రష్మిక అతనిని ప్రశ్నిస్తుంది, కానీ అతను చల్లగా ఉండే 7యూపీ®ని అందజేస్తాడు, ఒక సిప్ తో ఆమెను బీచ్‌కి తీసుకువెళతానని హామీ ఇస్తాడు. రష్మిక మరోసారి ఆశ్చర్యానికి గురై, రిఫ్రెష్‌మెంట్‌లో మునిగిపోయింది.

ఈ చిత్రంపై పెప్సికో ఇండియా కోలా & ఫ్లేవర్స్ కేటగిరీ లీడ్ శైలజా జోషి మాట్లాడుతూ, "రిఫ్రెష్‌మెంట్ అనేది క్లియర్ కేటగిరీలో నంబర్ 1 కేటగిరీ డ్రైవర్, మరియు ప్రతి సందర్భంలోనూ మా వినియోగదారుల కోసం 7యూపీ®ని అత్యుత్తమ రిఫ్రెష్ మెంట్ భాగస్వామిగా నిర్మించడానికి మేము కట్టుబడి ఉన్నాము. 7యూపీ®లో ప్యాక్ చేయబడిన రిఫ్రెష్‌మెంట్‌ను హైలైట్ చేయడానికి ఈ ప్రచారం తాజా ముందడుగు. మా బ్రాండ్ అంబాసిడర్‌లు, రష్మిక మందన్న మరియు రణబీర్ కపూర్, ఈ సారాంశాన్ని తమ అసాధారణ శక్తితో మరింత ఉన్నత స్థాయికి తీసుకువెళ్లారు.

## రికార్డుస్థాయికి చేరుకున్న భారత విదేశీ మారక నిల్వలు



నిజానికి మోడీ ప్రభుత్వం వచ్చిన దగ్గరి నుండి భారతదేశ విదేశీ మారక నిల్వలు విపరీతంగా పెరుగుతూ వెళుతున్నాయి. ప్రస్తుతం భారతదేశ విదేశీ మారక నిల్వల విలువ ఏకంగా 642.23 బిలియన్ డాలర్లకు చేరుకుంది. అంటే మన కరెన్సీలో దీని విలువ 53 లక్షల కోట్ల రూపాయలు. అంటే భారత్ వద్ద 53 లక్షల కోట్ల రూపాయల విలువైన అమెరికన్ డాలర్లు ఉన్నాయన్న మాట. ఒక దేశం అభివృద్ధి చెందుతున్నదీ లేనిదీ "ఈ సంఖ్యను బట్టి చెప్పవచ్చు". అయితే గత రెండు సంవత్సరాల నుండి ఉక్రెయిన్- రష్యా యుద్ధం జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభమైన మొదటి సంవత్సరంలో ఒక్కసారిగా డాలర్ విలువ పెరగటం, ఆయిల్-గ్యాస్ ధరలు పెరగటంతో మన విదేశీ మారక నిల్వలు కొంత మేర తగ్గాయి. కానీ అనతి కాలంలోనే భారత్ పుంజుకోవటంతో భారత విదేశీ మారక నిల్వలు 642 బిలియన్ డాలర్లకు చేరటం విశేషం.

## అనకాపల్లి కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి వేగి వెంకటేష్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** విశాఖపట్నంకు చెందిన వేగి బాబురావు తనయుడు వెంకటేష్‌ని అనకాపల్లి కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థిగా రంగంలో నిలిపింది. వేగి బాబురావు దశాబ్ధాలుగ కాంగ్రెస్ పార్టీకి తన వంతు సేవలు చేస్తు, అనేక మందిని ఎంపీ ఎమ్మెల్యేలుగా గెలిపించిన చరిత్ర ఆయనది. తండ్రి బాటలో నడుస్తూ కాంగ్రెస్ పార్టీకి సేవలందిస్తున్నటువంటి వేగి వెంకటేష్ ప్రస్తుతం ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ సభ్యుడిగా, పిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పని చేస్తున్నారు. క్రమశిక్షణకు మారుపేరు వేగివెంకటేష్. పార్టీకి చేసిన సేవలను గుర్తించిన అధిష్టానం అనకాపల్లి పార్లమెంట్‌కి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసే అవకాశం కల్పించారు. గత పది సంవత్సరాలుగా కేంద్ర బీజేపీ, రాష్ట్రంలో టిడిపి, వైసిపి, పాలనతో విసుగు పోయిన ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తారనే విశ్వాసాన్ని వెంకటేష్ వ్యక్తం చేశారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా విభజన హామీ చట్టాల అమలు, ప్రత్యేక రైల్వే జోన్,ప్రభుత్వ సంస్థగ స్టీల్ ప్లాంట్ లను సాధించాలంటే ఒక్క ఇండియా కూటమికే సాధ్యమని వెంకటేష్ తెలిపారు. దేశ, రాష్ట్ర భవిష్యత్ కోసం ప్రజలు కాంగ్రెస్ పార్టీనే గెలిపించాలని వెంకటేష్ కోరారు.

## వెంకన్న దర్శనంలో ఇప్పుడు అందరూ వివిపీలే- సామాన్య భక్తుడికి గంటలో శ్రీవారి దర్శనం

ఎన్నికల కోడ్ వెంకన్న భక్తులకే కాదు టీటీడీకి కూడా కలిసి వచ్చింది. వీఐపీలు తగ్గిపోవడం, సిఫారసు లేఖలను రద్దు చేయడం లాంటి అంశాలు సర్వదర్శనం చేసుకునే భక్తులకు మరింత సమయం కలిసి వచ్చేలా చేసింది. సిఫారసుల గోల లేకుండా శ్రీవాణి టికెట్ల జారీ అన్‌లిమిటెడ్ చేసిన టిటిడి రోజుకు 80 వేల మందికి పైగానే భక్తులు శ్రీవారిని దర్శించుకునేందుకు అవకాశం కల్పించింది. దీంతో తిరుమల కొండకు వచ్చే భక్తులకు లభిస్తున్న సంతృప్తికర దర్శనం టీటీడీ ప్రశంసలు అందుకునేలా చేసింది.

తిరుమల శ్రీ వెంకటేశ్వరుడు కొలువైన దివ్య క్షేత్రం. నిత్యం భక్తులతో కిటకిటలాడే పుణ్యక్షేత్రం. క్షణం పాటు వెంకన్న దర్శనం దొరికితే చాలని ప్రయాసపడే భక్తులు ప్రపంచంలోని నలుమూలల నుంచి కొండకు చేరుకోవడం నిత్యకృత్యం. ఆపదమొక్కుల స్వామి మొక్కులు తీర్చుకునేందుకు వచ్చే భక్తులకు తిరుమల కొండపై శ్రీవారి దర్శనం ఒక పెద్ద టాస్క్. సర్వదర్శనంతో పాటు రూ.300 స్పెషల్ ఎంట్రీ దర్శనం, సిఫారసు లేఖలతో విఐపి దర్శనం, ప్రోటోకాల్, శ్రీవాణి ట్రస్ట్, డోనర్స్ ప్రివిలైజ్ ఇలా పలు రకాలుగా శ్రీవారిని దర్శించుకునేందుకు భక్తులు కొండెక్కుతారు. నడక మార్గంలో దివ్యదర్శనం టోకెన్లు పొంది శ్రీవారిని దర్శించుకుంటారు. ఇలా ఎవరి దారి వారిది అన్నట్టుగా తిరుమల కొండకు చేరే భక్తుల సంఖ్య నిత్యం లక్షల్లోనే ఉంటుంది. శ్రీవారి సర్వదర్శనం కోసం గంటల తరబడి కాదు రోజుల తరబడి క్యూలైన్‌లలో వేచి ఉండే భక్తులు క్షణం పాటు వెంకన్న దర్శనం తీసుకుని కష్టాన్ని మరిచిపోతారు.

ఇలా కొండమీద శ్రీవారి భక్తులు పడుతున్న అగచాట్లకు చెక్ పెట్టేందుకు టీటీడీ ఎన్నో చర్యలు తీసుకుంటుంది. సామాన్య భక్తుడికి సంతృప్తికర సర్వదర్శనం చేయించేందుకు ఎన్నో ప్రయత్నాలు చేస్తోంది. ఇందులో భాగంగానే టైం స్లాటెడ్ టోకన్లను జారీ చేయడం ఆన్ లైన్‌లో ముందుగానే టికెట్లను జారీ చేయడం చేస్తుంది. మరోవైపు సిఫారసు లేఖలపై ఆధారపడకుండా శ్రీ వాణి ట్రస్ట్ కింద రూ. 10 వేలు డొనేషన్ చెల్లిస్తే ప్రివిలైజ్‌గా రూ.500 విఐపి బ్రేక్ దర్శనం టికెట్ ద్వారా శ్రీవారిని దర్శించుకునేందుకు అవకాశం కల్పించింది. ఇలా కొండకు వచ్చే భక్తులు స్వామిని



దర్శించుకునేందుకు ఎవరి ప్రయత్నం వారు చేస్తుండగా ఎన్నికల కోడ్ అమల్లోకి రావడం సర్వదర్శనం భక్తులకే కాదు విఐపిలకు సిఫారసు లేఖల గోల లేకుండా చేసింది. ఎన్నికల కోడ్ అమల్లోకి రాక ముందు వరకు దాదాపు 4 వేల మందికి పైగా భక్తులు సిఫారసు లేఖలతో విఐపి బ్రేక్ దర్శనాలను పొందుతూ వచ్చారు.

విఐపిల బ్రేక్ దర్శనంతో పాటు శ్రీవాణి ట్రస్ట్, డోనర్స్, ప్రోటోకాల్ దర్శనాలకు వచ్చే భక్తులకు దాదాపు 4 గంటల సమయం టిటిడి కేటాయిస్తూ వచ్చింది. కోడ్ అమలులోకి రావడంతో విఐపి సిఫారసు లేఖలను రద్దు చేసిన టిటిడి ప్రోటోకాల్ దర్శనాలను పూర్తిగా నిలిపి వేసింది. దీంతో విఐపి ప్రోటోకాల్ దర్శనాల కోసం వచ్చే భక్తుల సంఖ్య రోజు 200 కు మించడంలేదు. మరోవైపు శ్రీవాణి టికెట్స్ కొనుగోలు చేసి శ్రీవారిని దర్శించుకునే భక్తులతో కలిపి వీఐపీల సంఖ్య 2 వేలకు మించకపోవడంతో సర్వ దర్శనానికి గంట సమయం మాత్రమే పడుతుంది. విఐపి సిఫారసు లేఖలు స్వీకరించని టిటిడి వీఐపీలకు ఇబ్బంది కలగకుండా శ్రీవాణి టికెట్లను అన్ లిమిటెడ్ చేసింది. గతంలో 500 టికెట్లు ఆన్ లైన్?లో మరో 500 టికెట్లు అఫ లైన్‌లో జారీ చేస్తున్న టిటిడి ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో అవసరమైనన్ని టికెట్లు జారీ చేయాలని నిర్ణయించింది. దీంతో శ్రీవాణి ట్రస్ట్ కు రూ.10 వేలు డొనేషన్ చెల్లించే భక్తుడు రూ.500 టికెట్ కొనుగోలు చేసి విఐపి బ్రేక్ దర్శనం చేసుకునే అవకాశం అందుబాటులోకి రావడంతో శ్రీవాణి టికెట్లకు గిరాకీ పెరిగింది.

రోజుకు దాదాపు రెండు వేల వరకు శ్రీవాణి టిక్కెట్లను విక్రయిస్తున్న టీటీడీ శ్రీవారి ఆదాయాన్ని గణనీయంగా పెంచుకోగలుగుతుంది. వీఐపీలు తగ్గిపోవడంతో వారికి కేటాయించిన సమయం సర్వదర్శనం భక్తులకు కలిసి వస్తుంది. గంటకు 4,500 మంది వరకు భక్తులు శ్రీవారిని దర్శించుకునేలా టీటీడీ క్యూ లైన్ మేనేజ్మెంట్ చేస్తుడటంతో సామాన్య భక్తుడికి సంతృప్తికర దర్శనం అందుతోంది. అంతే కాకుండా తిరుమల వెంకన్న ఆదాయం కూడా అంతకంతకు పెరుగుతోంది. గత 25 నెలలుగా వరుసగా హుండీ ఆదాయం వంద కోట్లకు పైగా నమోదు అవుతుండగా మార్చి నెల ఆదాయం కూడా రూ.118 కోట్లకు చేరుకుంది. ఎన్నికల కోడ్ అమలుతో శ్రీవారి ఆదాయం అమాంతంగానే పెరిగింది. ఒకవైపు వేసవి శెలవులు, పరీక్షలు రాసిన విద్యార్థుల మొక్కులు, మరోవైపు ఎన్నికల సమయంలో మొక్కులు తీర్చుకునే వారి సంఖ్య పెరగడంతో తిరుమల కొండ కూడా కిటకిటలాడుతోంది. అదే రీతిలో వెంకన్న హుండీ కూడా గలగలలాడుతుంది.

ఎన్నికల కోడ్‌తో మార్చి 16 నుంచి సిఫార్సు లేఖల స్వీకరణ రద్దు చేయడం, శ్రీవాణి టికెట్లు అడిగినన్ని ఇవ్వడంతో ఆదాయం పెరిగింది. ఏ ఒక్కరి సిఫారసు అవసరం లేకుండానే శ్రీవాణి టికెట్టును కొనుగోలు చేసి వెంకన్నను దర్శించుకునే అవకాశం టిటిడి కల్పించడం పట్ల భక్తుల్లో హర్షం వ్యక్తమవుతోంది. వెంకన్న భక్తులకు ఆఫ్ లైన్ విధానంలో జారీ చేస్తున్న శ్రీవాణి టికెట్స్ కోటాను పెంచిన టిటిడి ఈ మేరకు గణనీయంగానే ఆదాయం పొందింది. గత 15 రోజుల వ్యవధిలో 22,752 శ్రీవాణి దర్శన టికెట్లను కొనుగోలు చేసిన భక్తులు శ్రీవాణి దర్శన టికెట్ల విక్రయం ద్వారా టిటిడికి రూ. 22.75 కోట్ల ఆదాయాన్ని సమకూర్చారు. దీంతో వరుసగా 25 వ నెలలో కూడా రూ. 100 కోట్ల మార్క్‌ను దాటింది శ్రీవారి హుండి ఆదాయం. మార్చి నెలలో శ్రీవారికి హుండీ ఆదాయం రూ. 118 కోట్లు వచ్చింది. రోజుకు సగటున దాదాపు 18 గంటలపాటు శ్రీవారిని దర్శించుకునే అవకాశం ఉండగా నిన్న ఒక్కరోజే 81,224 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకోగా రూ.4.35 కోట్ల హుండీ ఆదాయం లభించింది. ఎన్నికల కోడ్‌తో సర్వదర్శనం చేసుకునే భక్తులకు సంతృప్తికర దర్శనం కలుగుతోంది.

# 4 లవంగాలను ఉప్పుతో కలిపి ఇలా పెట్టుకుంటే ఇంట్లో డబ్బే డబ్బు



ఒకరు కష్టపడి సంపాదించిన డబ్బు ఇంట్లో నిలవకపోతే, అది ఎలా ఉంటుంది? ఇది ఖచ్చితంగా హృదయ విదారకంగా ఉంటుంది. మీ ఇంట్లో అలాంటి నగదు లేదా? అయితే మీ ఇంట్లో డబ్బు ఉంచడానికి మరియు ఎక్కువ పొందడానికి ఉప్పుతో కొన్నివాస్తు చిట్కాలు పాటించండి.

రుచి కోసం ఆహారంలో ఉప్పు జోడించబడి ఆధ్యాత్మిక ప్రయోజనాలు ఉన్నాయని మీకు తెలుసా? ఇది ఇంట్లోని చెడు శక్తులను కూడా దూరం చేస్తుంది మరియు ఇంట్లో సంపదను పెంచుతుంది అని మీకు తెలుసా? అవును, మీరు కూడా మీ ఇంటికి మరింత డబ్బును ఆకర్షించాలనుకుంటే, ఉప్పును ఇలా వాడండి.

**మార్గం 1:** మీ ఇంట్లో డబ్బు వచ్చిన వెంటనే ఖర్చు చేస్తున్నారా? తర్వాత ఇంటి మూలల్లో రాళ్ల ఉప్పు వేయండి. ఇలా పెట్టడం వల్ల డబ్బు ఖర్చుకు కారణమైన దుష్టశక్తులు ఇంటి నుంచి వెళ్లగొట్టబడతాయి. అలాగే ఒక చిన్న గాజు గిన్నెలో కొంత రాళ్ల ఉప్పును నింపి ఇంటి మధ్యలో ఉంచండి. దీంతో ఇంట్లో సంపద పెరుగుతుంది. ముఖ్యంగా ఈ ఉప్పును ప్రతి 10 రోజులకు మార్చాలి.

**మార్గం 2:** మీ వాలెట్‌లో నగదు లేదా? వచ్చినంత త్వరగా ఖర్చవుతోందా? ఐతే ఒక టీస్పూన్ రాళ్ల ఉప్పును ఒక చిన్న ప్లాస్టిక్ సంచిలో వేసి మీ పర్సులో రహస్య ప్రదేశంలో ఉంచండి. ఇలా ఉంచిన ఉప్పు ఇతరులకు కనిపించకూడదు. ఈ ఉప్పును 10 రోజుల తర్వాత మార్చాలి. ఇలా చేయడం వల్ల మీ వాలెట్‌కి మరింత డబ్బు చేరుతుంది.

**మార్గం 3:** ఈ నెల మొత్తం మీ చేతుల్లో బోలెడంత డబ్బు ఉండాలంటే ఈ సాల్ట్ రెమెడీ మీకు చాలా సహాయపడుతుంది. అది కూడా నెలలో మొదటి ఆదివారం నాడు ఈ ఉప్పు పరిహారం చేయాలి. దానికి ఒక గ్లాస్ టంబ్లర్‌లో ఉప్పు మూడో వంతు తీసుకోవాలి. తర్వాత అంతే మొత్తంలో నీళ్లు పోసి గంటపాటు అలాగే ఉంచాలి.

గంట తర్వాత ఆ ఉప్పునీటితో రుద్ది చేతులు కడుక్కోవాలి. అలా చేతులు కడుక్కునే సమయంలో డబ్బును ఎప్పుడూ ఆత్మవిశ్వాసంతో ఉంచుకుని అనవసర ఖర్చులు పెట్టుకోకూడదని ఆలోచించాలి మరియు ఈ నీటిని ఇంటి తోట లేదా పూల కుండీ ప్రాంతంలో కడగాలి. అప్పుడు మీ చేతులు మూడు సార్లు చప్పట్లు కొట్టండి. ఈ కార్యాచరణను రోజులో ఎప్పుడైనా చేయవచ్చు.

**మార్గం 4:** మీకు ఇంట్లో డబ్బు సమస్యలు ఎక్కువగా ఉన్నాయా? అన్ని సమస్యలను పరిష్కరించాలనుకుంటున్నారా? అప్పుడు ఉప్పు లవంగం రెమెడీ ఈ విధంగా ప్రయత్నించండి. అందు కోసం ఒక గాజు గిన్నె లేదా టంబ్లర్ తీసుకుని అందులో రాళ్ల ఉప్పు వేసి, అందులో 4-5 లవంగాలు వేసి ఇంట్లో ఏదో ఒక మూలలో ఉంచాలి. దీంతో ఇంటికి మరింత డబ్బు వస్తుంది. అలాగే ఇంట్లో ఉన్న నెగటివ్ ఎనర్జీ తొలగిపోయి ఇంట్లో పాజిటివ్ ఎనర్జీ నిండిపోతుంది.

# డబ్బు ఎంత సంపాదించినా మిగలడం లేదా




డబ్బు సంపాదన కోసం మనమంతా రాత్రింబవళ్లు అవిశ్రాంతంగా శ్రమిస్తున్నాం. కానీ సంపాదించిన డబ్బును నిల్వడేం లేదు, ఎలా ఖర్చు అవుతుందో అని చాలా మంది చెప్పడం తరచూ మనం వింటుంటాం. అలా వచ్చిన డబ్బు ఇలా వ్యర్థంగా ఖర్చు అయిపోతుంటే, అది ఖచ్చితంగా కష్టమే.

ఒక్కోసారి అదృష్టం తోడు లేకుండా ఎంత కష్టపడినా ఫలితం ఉండదు. మీ విషయంలో బహుసా ఇదే జరుగుతుండవచ్చు? కాబట్టి మీ ఇంట్లో సానుకూల శక్తిని నింపడానికి కొన్ని అదృష్ట మంత్రాలు లేదా చిహ్నాలను కొనుగోలు చేయండి.

వాస్తులో ఈ చిహ్నాలు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. అది మరియు ఈ సంకేతాలు ఇంట్లో సానుకూల శక్తిని పెంచుతాయి మరియు అదృష్టం కూడా తోడైతే స్థానికులు వారి జీవితంలో పురోగతిని చూస్తారు మరియు ఇంటి ఆర్థిక పరిస్థితి కూడా మెరుగుపడుతుంది.

ఇప్పుడు వాస్తు ప్రకారం ఇంట్లో ఏయే వస్తువులకు అదృష్టం తోడ్పడుతుందో చూద్దాం. మీ ఇంట్లో ఈ వస్తువులు లేకుంటే వెంటనే కొనుగోలు చేసి లాభాలను పొందండి.

1. అక్వేరియం సంపదకు శక్తివంతమైన చిహ్నం. చేపల తొట్టిని ఇంట్లో ఉంచుకుంటే ఆ ఇంటికి ఐశ్వర్యం వస్తుంది. ఇంటి హాలులో అక్వేరియం ఉంచడం మంచిది. చేపలు అదృష్టానికి చిహ్నంగా పరిగణించబడుతుంది. కాబట్టి ఈ రకమైన చేపలను కొని ఉంచడం వల్ల ఇంట్లో సంపద పెరుగుతుంది.

2. లాఫింగ్ బుద్ధ సంపదకు చిహ్నంగా భావించే మరో వస్తువు నవ్వుతున్న బుద్ధుడు. ఈ స్మైలింగ్ బుద్ధుని ఇంటి తలుపుకు అభిముఖంగా ఉంచాలి. ఇలా ఉంచితే ఇంట్లోకి సంపద ఆకర్షిస్తుంది. లాఫింగ్ బుద్ధ విగ్రహాన్ని వివిధ రంగులలో విక్రయిస్తారు. మీ ఇంటికి సరిపోయేది కొనండి.

3. మూడు కాళ్ల కప్ప ఫెంగ్ షుయ్ మూడు కాళ్ల కప్ప అదృష్టం మరియు సంపదను ఆకర్షించే మరొక చిహ్నంగా పరిగణించబడుతుంది. మీరు మీ ఇంట్లో సంపద పెరగాలంటే, దాని నోటిలో నాణేలు ఉన్న మూడు కాళ్ల కప్పను కొనండి. మరియు అది ఒక టేబుల్ లేదా కుర్చీ కింద ఉంచినట్లయితే గరిష్ట ప్రయోజనం పొందవచ్చు.

4. 6-టైర్ ఫౌంటెన్ సాధారణంగా ఇంట్లో ఫౌంటెన్ ఉంటే అందులో నుంచి వచ్చే నీటి శబ్దం ఇంట్లో పాజిటివ్ ఎనర్జీని పెంచుతుంది. మీరు కూడా ఇంట్లో సంపదను పెంచుకోవాలనుకుంటే, 6-టైర్ ఫౌంటెన్ కొనండి. ఇంటి ఉత్తరం వైపు పెట్టాలి.

5. గుండ్రని ఆకులతో మొక్కలు సాధారణంగా, మొక్కలు ఇంట్లో ప్రతికూల శక్తులను తొలగిస్తాయి. ఇంట్లో పెంచుకున్న మొక్కలు ఎండిపోకుండా చూసుకోవాలి. వృత్తాకార ఆకులతో మొక్కలను పెంచడం ఇంట్లో సంపదను పెంచే ఉత్తమ మార్గాలలో ఒకటి. కాబట్టి తామర, కలువ వంటి మొక్కలను పెంచండి.

6. సెయిలింగ్ షిప్ సెయిలింగ్ షిప్‌లు సంపదను ఆకర్షించడానికి గొప్ప సంకేతం. పడవ ఫోటోను ఇంట్లో ఉంచితే, అది ఇంటికి సంపదను తెస్తుంది. మీకు నచ్చినన్ని ఓడలు ఉండవచ్చు. ఒకటి కంటే ఎక్కువ ఓడలను ఉంచినప్పుడు, అది ఒకటి కంటే ఎక్కువ ఆదాయ వనరులను సృష్టిస్తుంది.

7. అద్దం డైనింగ్ టేబుల్ ప్రతిబింబించేలా ఇంట్లో ఉంచిన అద్దం ఇంటికి సంపదను తెస్తుంది. అయితే డైనింగ్ టేబుల్‌పై ఎప్పుడూ తాజా పండ్లను ఉంచడం మర్చిపోవద్దు. రోజూ తాజా పండ్లను ఉంచలేని వారు ప్లాస్టిక్ పండ్లను ఉంచుకోవచ్చు. కానీ పండ్లు గాజులో కనిపించాలి.

# పచ్చి ఉల్లిపాయలు తినడం వల్ల కలిగే బెనిఫిట్స్ & సైడ్ ఎఫెక్ట్



పచ్చి ఉల్లిపాయలు గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతాయని నిపుణులు చెబుతున్నారు. పచ్చి ఉల్లిపాయలు తినడం వల్ల కలిగే ప్రయోజనాలు, హాని గురించి తెలుసుకోండి. ఉబ్బసం వంటి వ్యాధులలో కూడా పచ్చి ఉల్లిపాయ ప్రయోజనకరంగా ఉంటుందని నిరూపించబడింది. అలాగే సాధారణ జలుబులో దాని వినియోగం ప్రయోజనకరంగా ఉంటుంది. కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో, గుండెపోటు, స్ట్రోక్ ప్రమాదాన్ని తగ్గించడంలో ఇది చాలా సహాయపడుతుంది. పచ్చి ఉల్లిపాయలు మధుమేహాన్ని అదుపులో ఉంచుతాయి. మధుమేహానికి ప్రధాన కారణం రక్తంలో చక్కెర స్థాయిలు పెరగడం. ఇందులో సల్ఫర్ వంటి సమ్మేళనాలు ఉండటం వల్ల శరీరంలో ఇన్సులిన్ ఉత్పత్తి చేసే సామర్థ్యం పెరుగుతుంది.

పచ్చి ఉల్లిపాయలలో విటమిన్ కె కూడా ఉంటుంది. ఎముకల బలానికి, సాధారణ పనితీరుకు ఇది అవసరం. విటమిన్ కె ఎముకల సాంద్రతను నిర్వహించడానికి చాలా సహాయపడుతుంది. ఇది ఎముకలను దెబ్బతినకుండా కాపాడుతుంది. ఎముకలను బలోపేతం చేయడానికి దోహదపడే సమ్మేళనాలను కలిగి ఉంటుంది. పచ్చి ఉల్లిపాయలు క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడంలో చాలా ప్రయోజనకరంగా ఉంటాయి. వాటిలోని అల్లైల్ సల్ఫైడ్, ఫ్లేవనాయిడ్స్ వంటి సమ్మేళనాలు క్యాన్సర్ కణాలను ఉత్పత్తి చేసే ఎంజైమ్‌లతో పోరాడుతాయి. తద్వారా క్యాన్సర్ వచ్చే అవకాశాలను తగ్గిస్తాయి.

పచ్చి ఉల్లిపాయలు, స్ప్రింగ్ ఆనియన్‌లలో విటమిన్ సి ఉంటుంది. ఇది శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గిస్తుంది. ఇది గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఇందులోని సల్ఫర్ కరోనరీ హార్ట్ డిసీజ్ ప్రమాదాన్ని తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. పచ్చి ఉల్లిపాయలు కూడా ఫైబర్ కలిగి ఉంటాయి. ఫైబర్ అధికంగా ఉండే ఆహారం మొత్తం శరీర సీరం, తక్కువ-సాంద్రత కలిగిన లిపోప్రొటీన్ కొలెస్ట్రాల్ (చెడు కొలెస్ట్రాల్) ను కొంత వరకు తగ్గిస్తుంది.

పచ్చి ఉల్లిపాయలను ఎక్కువగా తీసుకోవడం వల్ల గుండె ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది. ఇందులో ఉండే అధిక మొత్తంలో కాల్షియం దీనికి కారణం కావచ్చు. ఉల్లిపాయల వల్ల అలర్జీ ఉంటే, పచ్చి ఉల్లిపాయల వల్ల కూడా అలర్జీ రావచ్చు. పచ్చి ఉల్లిపాయలను పచ్చి రూపంలో తీసుకోవడం వల్ల నోటి దుర్వాసన వస్తుంది.

పచ్చి ఉల్లిపాయల్లో పీచు ఎక్కువగా ఉన్నందున మీరు అసిడిటీ, గ్యాస్, వాంతులు లేదా వికారం వంటి సమస్యలను ఎదుర్కొంటారు. అధికంగా తీసుకుంటే హానికరం. దీన్ని సరైన పరిమాణంలో తినండి. (నోట్: ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణుల సలహాలు, సూచనల మేరకు అందించడం జరిగింది.

# మీ కళ్లు బాగా కనిపించాలంటే ఈ జాగ్రత్తలు తీసుకోవాలి..!



మనిషికి కంటిచూపు చాలా ముఖ్యమని మనకు తెలుసు. కానీ, డిజిటల్ జనరేషన్‌లో దృష్టి సమస్యలు ఎక్కువ అవుతున్నాయి. వయస్సు మీద పడే కొద్దీ.. రావాల్సిన ఇబ్బందులు చిన్నవయస్సులోనే వచ్చేస్తున్నాయ్. దేశంలో ప్రతి వందమంది చిన్నారుల్లో ఇద్దరి నుంచి ఐదుగురి వరకు కంటి సమస్యలతో బాధపడుతున్నట్లు, గ్రామీణ ప్రాంతాల్లో కంటే పట్టణాల్లోనే వీరి సంఖ్య ఎక్కువగా ఓ సర్వేలో తేలింది. కంటి ఆరోగ్యం, దృష్టి సంరక్షణపపై అవగాహన పెంచడానికి ఇది జరుపుతారు.

**ఈ అలవాట్లు మేలు చేస్తాయ్..**

**ఆరోగ్యకరమైన ఆహారం..**

కంటి ఆరోగ్యాన్ని రక్షించుకోవడానికి పోషకాలు పుష్కలంగా ఉండే ఆహారం తీసుకోవాలి. ముఖ్యంగా విటమిన్ A,C,E వంటి యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉండే ఆహారాలు తీసుకోండి. ఇవి వయస్సు-సంబంధిత మచ్చల క్షీణత , కంటిశుక్లం వంటి అనారోగ్యాల ముప్పును తగ్గించడానికి సహాయపడుతుంది.

**ప్రశాంతంగా నిద్రపోండి..**

కంటి ఆరోగ్యాన్ని రక్షించుకోవడానికి ప్రశాంతమైన నిద్ర చాలా అవసరం. నిద్రను నిర్లక్ష్యం చేస్తే.. కళ్లు పొడిబారడం, కంటి సమస్యలు, దృష్టి సమస్యలు ఎదురవుతాయి.

**రెగ్యులర్ కంటి పరీక్షలు చేయించుకోండి..**

మీ కళ్లను ఆరునెలలకు, ఏడాదికి ఒకసారైన వైద్య పరీక్షలు చేయించుకోవాలి. దీంతో కంటి సమస్యలు, దృష్టి సమస్యలను ముందుగానే గుర్తించచ్చు.

**సరిపడా నీళ్లు తాగండి..**

కళ్లను ఆరోగ్యంగా ఉంచుకోవడానికి, సరిపడా నీళ్లు తాగడం చాలా ముఖ్యం. హైడ్రేట్‌గా ఉండే.. కళ్లు పొడిబారవు, కంటి లూబ్రికేషన్‌ను మెయింటేన్ చేయవచ్చు. మీ కళ్లను రక్షించుకోవడానికి రోజుకు.. కనీసం 8 గ్లాసుల నీళ్లు తాగాలి.

**సన్‌గ్లాసెస్ పెట్టుకోండి..**

బయటకు వెళ్లినప్పుడు మీ కళ్లను యూవీ కిరణాల నుంచి సంరక్షించుకోవడానికి.. సన్ గ్లాసెస్ పెట్టుకోండి. తద్వారా, సూర్యరశ్మి వలన కలిగే కంటిశుక్లం, కంటి సమస్యల ముప్పును తగ్గిస్తుంది.

**స్క్రీన్‌కు బ్రేక్ ఇవ్వండి..** ఎక్కువసేపు స్క్రీన్‌లను చూస్తూ ఉండటం వలన డిజిటల్ కంటి ఒత్తిడి, కళ్లు పొడిబారడం, దృష్టి సమస్యలకు కారణమవుతుంది. మీ కళ్లకు విశ్రాంతి ఇవ్వడానికి డిజిటల్ స్క్రీన్‌లకు కొంత బ్రేక్ ఇవ్వండి.

**పరిశుభ్రత పాటించండి..** మురికి చేతులతో మీ కళ్లను తాకవద్దు. అపరిశుభ్రంగా ఉన్న చేతులతో కళ్లు తాగితే కంటి ఇన్ఫెక్షన్ల ముప్పు పెరుగుతుంది.

**వీటికి దూరంగా ఉండండి..**

**స్మోకింగ్‌కు దూరంగా ఉండండి..**

స్మోకింగ్ కంటిశుక్లం, మచ్చల క్షీణత, కంటి సమస్యల ముప్పు పెంచుతుంది. ధూమపానం.. కళ్లను పొడిబారేలా చేస్తుంది. కంటి ఆరోగ్యానికి హాని చేస్తుంది.

**కళ్లను రుద్దొద్దు..** తరచుగా కళ్లను రుద్దడం వల్ల చికాకు, మంట వంటి సమస్యలు ఎదురవుతాయి. దీని కారణంగా.. కార్నియాకు హాని కలిగే ప్రమాదం ఉంది. కళ్లను తరచూ రద్దితే.. కళ్లు పొడిబారడం, కండ్లకలక, కంటి సమస్యలను తీవ్రతరం చేస్తుంది.

**కాంటాక్ట్ లెన్స్ పరిశుభ్రత పాటించకపోతే..** కాంటాక్ట్ లెన్స్‌లను సరిగ్గా శుభ్రం చేయకపోవడం, వాటిని జాగ్రత్తగా చూసుకోవడం వల్ల కంటి ఇన్ఫెక్షన్‌లు, కార్నియల్ అల్సర్‌లు, మీ కంటి చూపును దెబ్బ తీసే ప్రమాదం ఉంది.

**లక్షణాలను నిర్లక్ష్యం చేస్తే..** అస్పష్టమైన దృష్టి, కంటి నొప్పి, దృష్టిలో ఆకస్మిక మార్పులు వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేస్తే.. అవసరమైన వైద్య సంరక్షణను ఆలస్యం అయ్యే ప్రమాదం ఉంది. ఇది మీ కంటి అనారోగ్యాన్ని మరింత తీవ్రతరం చేస్తుంది.

**స్క్రీన్ టైమ్ ఎక్కువ వద్దు..** కంప్యూటర్‌లు, ఫోన్‌లు, టాబ్లెట్‌లు వంటి డిజిటల్ స్క్రీన్‌లు ఎక్కువగా చూస్తే.. కంటి ఒత్తడి, కళ్లు పొడిబారడం, దృష్టి సమస్యలు ఎదరవుతాయి. మీ కంటి ఆరోగ్యాన్ని సంరక్షించుకోవడానికి.. వాటికి దూరంగా ఉండటం మేలు.

# గ్రీన్ టీ, బ్లాక్ టీ మధ్య తేడాలు తెలుసా..?



ప్రస్తుతం మారుతున్న ఆహారపు అలవాట్లు ఆరోగ్యాలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. దీంతో చాలా మంది గ్రీన్ టీ, బ్లాక్ కాఫీ వంటివి తాగుతూ.. కొంతవరకు తమ ఆరోగ్యాన్ని కాపాడుకుంటున్నారు. ఈ రెండు ఆరోగ్యానికి మేలు చేకుర్చివే.. అయితే ఈ రెండింటిలో ఏది బెటర్..? అని చాలా మందిలో ఓ డౌట్ ఉంది. ఈ విషయంపై 2013లో యూరోపియన్ జర్నల్ ఆఫ్ క్లినికల్ న్యూట్రిషన్ పరిశోధన చేసింది. గ్రీన్ టీ , బ్లాక్ కాఫీ గ్లూకోజ్ మెటబాలిజం , యాంటీఆక్సిడెంట్ స్టాటస్‌పై పరిశోధన చేసి వివరాలు వెల్లడించింది.

గ్రీన్ టీ, బ్లాక్ కాఫీ క్రమం తప్పకుండా తీసుకుంటే.. రెండూ ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుస్తాయని పరిశోధనలో తేలింది. బ్లాక్ టీతో పోలిస్తే.. గ్రీన్ టీలో కొంచెం మెరుగైన ఫలితాలు కనిపించాయి. రక్తంలో షుగర్ లెవల్స్‌ను నిర్వహించడంలో గ్రీన్ టీ కాస్త మెరుగ్గా పనిచేసింది. రక్తప్రవాహంలో యాంటీఆక్సిడెంట్ సామర్థ్యంపై కూడా గ్రీన్ టీ ప్రభావం కొంచెం ఎక్కువగా ఉన్నట్లు రిపోర్ట్‌లో వెల్లడైంది.

**గ్రీన్ టీ ఎలా తయారు చేస్తారంటే..?**

గ్రీన్ టీను కామెల్లియా సినెన్సిస్ మొక్క ఆకుల నుంచి తయారుచేస్తారు. ఇందులో కాటెచిన్స్ పుష్కలంగా ఉంటాయి. ఇది ఒక రకమైన యాంటీఆక్సిడెంట్. గ్లూకోజ్ జీవక్రియ ప్రయోజనాలతో పాటు గ్రీన్ టీ గుండెను ఆరోగ్యంగా ఉంచడంలో సాయం పడుతుంది. బరువు తగ్గేందుకు కూడా గ్రీన్ టీ ఎంతో సాయపడుతుంది. గ్రీన్ టీలో కెఫిన్, ఎల్-థియానిన్ ఉండడంతో మెదడు పనితీరు మెరుగ్గా ఉంటుంది. అంతేకాకుండా మానసికంగా ఉల్లాసంగా ఉంటారు. గ్రీన్ టీని రోజూ తీసుకుంటే.. మూత్రవిసర్జన సమస్యలు కూడా ఉండవు.

**బ్లాక్ కాఫీ ఎలా తయారు చేస్తారంటే..?**

బ్లాక్ కాఫీని కాల్చిన కాఫీ గింజల నుంచి తయారుచేస్తారు. బ్లాక్ కాఫీలో ఉండే కెఫిన్ యాక్టివ్‌గా ఉంచడంలోనూ.. అలసటను తగ్గించడంలోనూ సహాయ పడుతుంది. బ్లాక్ కాఫీని క్రమం తప్పకుండా తీసుకుంటే.. నాడీ సంబంధిత వ్యాధులు కూడా తగ్గుతాయి. కాఫీలో ఉండే కెఫిన్ జీవక్రియను పెంచడంతోపాటు ఆకలిని అణచివేసి బరువు తగ్గడంలో దోహదపడుతుందని పరిశోధనలో వెల్లడైంది.

గ్రీన్ టీ కంటే బ్లాక్ కాఫీలో కెఫిన్ పరిణామం ఎక్కువగా ఉంటుంది. ఇన్‌స్టంట్ ఎనర్జీ కావాలనుకునేవారికి ఇది సరైన ఎంపిక. అయితే కెఫిన్ వద్దనుకునేవారికి గ్రీన్ టీ బెటర్ అప్షన్. గ్రీన్ టీలో కూడా కెఫీన్ ఉంటుంది. అయితే సాధారణంగా కాఫీ కంటే తక్కువగా ఉంటుంది. మీరు కెఫిన్ తీసుకోవడం తగ్గించాలనుకుంటే గ్రీన్ టీ తాగడం ఉత్తమం.

# ముల్లంగితో ఎన్ని లాభాలో..



దుంపకూరల్లో ముల్లంగి ఒకటి. రుచికి కొంచెం వెగటుగా ఉన్నా వీటిల్లో ఎన్నో పోషకాలు, విటమిన్లు, మినరల్స్ పుష్కలంగా ఉంటాయి. ముఖ్యంగా పొటాషియం, పీచు, జింక్, భాస్వరం, మెగ్నీషియం, కాపర్, క్యాల్షియం, ఐరన్, మాంగనీస్, ఎ, బి6, సి, ఇ, కె విటమిన్లు అధికంగా ఉంటాయి.

దీర్ఘకాలిక వ్యాధుల నుంచి రక్షించడంలో ముల్లంగి సహాయ పడుతుంది. కాలేయ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ముల్లంగిలో ఉండే అధిక నీరు, ఫైబర్ కడుపును ఎక్కువ సమయం నిండుగా ఉంచుతుంది. అందువలన బరువు తగ్గడానికి సహాయపడుతుంది.

కూర, చారు, పచ్చడి, సలాడ్ ఇలా ముల్లంగితో ఏ వెరైటీ చేసినా అదరహో.. అనిపిస్తుంది. ముల్లంగి తింటే కంటిచూపు మెరుగవడమే కాకుండా ఎముకలు, దంతాలు దృఢంగా ఉంటాయి. ఇది గుండెకు కవచంలా కాపాడుతుంది.

ముల్లంగిలో విటమిన్ సి ఎక్కువగా ఉండటం వల్ల గాయాలు త్వరగా మానుతాయి. ముల్లంగిలో తక్కువ కేలరీలు ఉంటాయి. బరువు తగ్గాలనుకునే వారికి ఇది మంచి ఎంపిక. దీర్ఘకాలిక వ్యాధుల నుంచి రక్షించడంలోనూ ఇది సహాయ పడుతుంది.

ముల్లంగిలోని యాంటీఆక్సిడెంట్లు ఇన్‌ఫ్లమేషన్, ఒత్తిడితో పోరాడుతాయి. ముల్లంగి రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరంగా ఉంచడంలో సహాయ పడుతుంది. షుగర్ వ్యాధిగ్రస్తులు గ్లూకోజ్ స్థాయిలను అదుపులో ఉంచుకోవాలనుకుంటే ముల్లంగిని తప్పనిసరిగా ఆహారంలో భాగంగా చేర్చుకోవాలి.ముల్లంగి కాలేయ ఆరోగ్యానికి సహాయపడుతుందని తాజా అధ్యయనాలు సూచిస్తున్నాయి. ముల్లంగి క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధిస్తుంది. ఆందోళనను తగ్గించే శక్తి దీనికి ఉంటుంది. ముల్లంగి తినడం వల్ల జుట్టుకు సంబంధించిన అనేక సమస్యలకు పరిష్కారం లభిస్తుంది. జుట్టు రాలడం తగ్గి జుట్టు బలంగా మారుతుంది.

# జగనన్న అధికారంలోకి రావడమే లక్ష్యం: వాసుపల్లి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జగనన్న అధికారంలో రావడమే మన లక్ష్యమని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్, విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ అన్నారు. వైసీపీ మండల అధ్యక్షురాలు, కొల్లి సింహాచలం, మైనార్టీ విభాగం అధ్యక్షులు ముజీబ్ ఖాన్, మైనార్టీ విభాగం డైరెక్టర్ షబీరా బేగం ఆధ్వర్యంలో 39 వార్డు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయా ప్రాంతాలలో పర్యటిస్తూ ఫ్యాన్ గుర్తు కే ఓటు వేయాలని అభ్యర్థించారు.

వైసీపీ ప్రభుత్వాన్ని మళ్లీ మీ ఆశీస్సులతో అధికారంలోకి తీసుకురావాలన్నారు. సమర్థ వంతమైన నాయకులను గెలిపించుకొని జగనన్నకు కానుకగా ఇవ్వాలన్నారు. వాలంటరీలపై నేడు పిచ్చుకపై బ్రహ్మాస్త్రం వేసిన చంద్రబాబు కుటిల రాజకీయాలు వలన నేడు వృద్ధులకు ఇంటికి రావాల్సిన పెన్షన్ ఆగిపోయిందన్నారు. కులం మతం పార్టీలు చూడకుండా అర్హులందరికీ పథకాల అందించిన భారతదేశంలో ఏకైక ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి అన్నారు. ఫీజ్ రియంబర్స్మెంట్, విద్యా దీవెన, వసతి దీవెన, పేదలకు కార్పొరేట్ వైద్యం, అమ్మఒడి, మహిళలకే అధిక ప్రాధాన్యత ఇస్తూ ప్రభుత్వ గృహాలు కానీ, వడ్డీ లేని రుణాలు అనేక పథకాలు అందించారన్నారు. భారతదేశ వ్యాప్తంగా మత్స్యకారులకు 50 సంవత్స రాలకే పెన్షన్ వస్తుందంటే ఇక్కడి స్థానిక ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ పోరాటమేనని గుర్తు చేశారు. మత్స్యకా రులకు, మైనార్టీలకు ఎప్పటికప్పుడు ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నది కేవలం జగనన్న ప్రభుత్వమే అన్నారు. నేను విశాఖలో పుట్టి పెరిగిన స్థానిక మహిళ ఆడపడుచు గా జగనన్న గుర్తించి తనకి అవకాశం ఇచ్చారన్నారు. మీ ఆశీస్సులు మెండుగా ఉంటే పార్లమెంటులో మళ్లీ అడుగుపెట్టి విశాఖ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ధర్మం అధర్మం మధ్య జరుగుతున్న యుద్ధంలో ధర్మానికి ఓటు వేసి జగనన్నను గెలిపించు కోవాలన్నారు. జగన్మోహన్ రెడ్డి పథకాలుకు అడ్డుపెట్టు పేదల నోటి వద్ద అన్నం లాక్కుంటున్న కూటమికి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఎప్పుడు ఎప్పుడు ఎలక్షన్లో వస్తాయి.. జగనన్నకు ఓటు వేసి గెలిపిద్దాం అని ప్రజలు ఎదురుచూస్తున్నారన్నారు. ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్కుమార్ మాట్లా డుతూ తనతో పాటు బొత్స ఝాన్సీని గెలిపించుకునే ఈ ప్రాంతంలో సమస్యలు, స్థానికులను పట్టిపీడిస్తున్న పోర్టు పొల్యూషన్ పూర్తిగా తగ్గిస్తామన్నారు. సముద్రంలో వేటకు వెళ్లి చేపలు అమ్ముకునే, మత్స్యకారులు, కార్మికులందరికీ కళ్ళకు రక్షణ కల్పించే విధంగా పోర్టు సిఎస్ఆర్ ఫండ్స్ తో మాజీ ఎంపీ ఝాన్సీ సమక్షంలో కూలింగ్ గ్లాస్ అందిస్తామన్నారు. స్థానికంగా తాతల నుండి ఇక్కడే పెరిగి స్థానిక అమ్మవార్ల ఆశీస్సులతో రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచానని, మళ్లీ కూడా గెలుస్తానన్నారు. చంద్రబాబు చేసిన నిర్వాకం వలన నేడు 40 డిగ్రీల మండుటెండలో మళ్లీ పెన్షన్ కోసం వృద్ధులు పడిగాపులు కాస్తున్నారన్నారు.

వారి శాపమే... మీ ఓటమికి నాంది అవుతుతుందని ఎమ్మెల్యే వాసుపల్లి మండిపడ్డారు.

చంద్రబాబు వృద్ధుల ఉసురు పోసు కుంటాడని వాసుపల్లి దుయ్యబట్టారు. పవర్ ఆఫ్ ఎక్స్ప్రెషన్ ఉండే మంచి వాగ్దాటి కలిగిన సామర్థ్యం ఉన్న బొత్స ఝాన్సీ గెలిపించుకుంటే మనకి అవసరమైన సమస్యలు పరిష్కరించుకోవచ్చు అన్నారు.

మేయర్ గొలగాని హరి వెంకట కుమారి మాట్లాడుతూ స్థానికంగా ఉన్న బొత్స ఝాన్సీ వాసుపల్లి గణేష్ కుమార్ ఎంతో అనుభవం ఉండి.. ప్రజలకు నిరంతరం సొంత నిధులతో కూడా సేవ చేసే నాయకులని గెలిపించుకోవడం మన బాధ్యత అన్నారు.

వైసిపి సీనియర్ నాయకులు ద్రోణంరాజు శ్రీ వాత్సవ్ మాట్లాడుతూ వై నాట్ 175 నినాదంతో ముందుకు వెళ్తున్న జగన్మోహన్ రెడ్డి ఆశయానికి స్ఫూర్తిగా తీసుకొని విశాఖ ఎంపీగా బొత్స ఝాన్సీ కి, స్థానిక ఎమ్మెల్యేగా వాసుపల్లి గణేష్ కుమార్ కి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించు కుందామన్నారు. డాక్టర్ జహీర్ అహ్మద్ మాట్లాడుతూ మత్స్యకారులందరికీ అవ సరమైన సదుపాయాలు కల్పించి ఆదుకునే సీఎం మనకు అవసరమన్నారు.

ముస్లింకు నాలుగు శాతం రిజర్వేషన్ కల్పించిన దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి అని అన్నారు. దానిని కొనసాగిస్తూ జగన్మోహన్ రెడ్డి ముస్లింలకు పెద్దపీట వేస్తున్న వైసిపి ప్రభుత్వాన్ని మనమందరం గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో దక్షిణ వైసిపి కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించడమే లక్ష్యం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో విద్యార్థులకు మంచి ప్రతిభ ఉన్నప్పటికీ ఐఐటి నీట్ ఎంసెట్ వంటి కోర్సులలో నగర ప్రాంతాల్లో ఉన్న కార్పొరేట్ విద్యాసంస్థలతో పోటీపడ లేకపోతున్నారని పలువురు విద్యావేత్తల అభిప్రాయాన్ని దృష్టిలో పెట్టుకొని ఉత్తమ విద్యాబోధన అందించాలనే ధ్యేయంతో అనకాపల్లిలో రిప్లకాన్ విద్యాసంస్థను ప్రారంభించామని సంస్థ డైరెక్టర్లు దొడ్డి శివ నాయుడు డి పి ఎస్ రామకృష్ణ అన్నారు. స్థానిక రింగ్ రోడ్డు లోని రెప్లికాన్ విద్యాసంస్థలో ఆదివారం వార్షికోత్సవం ఘనంగా జరిగింది. కార్యక్రమంలో వారు మాట్లాడుతూ గ్రామీణ పట్టణ ప్రాంతాలలో విద్యార్థులు ఏ అంశాలలో వెనుకబడి ఉన్నారో గుర్తించి వారు ఉన్నత విద్యా సంస్థలలో ఎంపిక అయ్యే లా కృషి చేసే సంస్థను అనకాపల్లిలో నెలకొల్పాలని అవసరం గుర్తించి సంస్థ ఏర్పాటు చేశామన్నారు. వత్తిడి కాని విద్యా భ్యాసాన్ని అనుసరిస్తున్నామని ఆధునిక విద్యవిద్యాబోధన అవలంబిస్తున్నామన్నారు. లాభాపేక్ష లేకుండా నిర్వహిస్తు న్నామని అన్నారు. తమ సంస్థ ప్రారంభంతో తొలి సంవత్సరంలోనే మంచి ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తున్నామన్నారు. త్వరలో మరిన్ని కోర్సులు ప్రారంభిస్తున్నామని ఉత్తమ విద్యా సంస్థగా గుర్తింపు తెచ్చుకునేందుకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నానని తెలిపారు. కార్యక్రమంలో లెక్చరర్ లు ఎస్ రాంబాబు, కాళ్ళ పవన్ సుబ్రహ్మణ్యం, ఎం కృష్ణారావు, అనూష ,వర్షిత తదితరులు పాల్గొన్నారు.

## కె.కె.రాజు వార్డు కార్యాలయం ప్రారంభం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** సోమవారం విశాఖపట్నం మాధవధార లో విశాఖ ఉత్తర నియోజకవర్గం 51వార్డు కార్పొరేటర్ రొయ్య వెంకటరమణ ఆధ్వర్యంలో వార్డు ఎన్నికల కార్యాలయం ఏర్పాటు చేశారు.ఈ ప్రారంభోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విశాఖ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె రాజు పాల్గొని కొబ్బరికాయ కొట్టి రిబ్బను కట్ చేసి వార్డు కార్యలయాలు సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో VKPCPIR చైర్మన్, విశాఖ ఉత్తర నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు చొక్కాకుల వెంకటరావు, జీవీఎంసీ ఫ్లోర్ లీడర్, విశాఖ ఉత్తర నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు బాణాల శ్రీనివాసరావు, వీఎంఆర్డీఏ చైర్మన్ సనపల చంద్రమౌళి, రాష్ట్ర, పార్లమెంట్, సిటీ నాయకులు, సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, పార్టీ మండల అద్యక్షులు,మాజీ కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, రాష్ట్ర మరియు బిసి కార్పొరేషన్ చైర్మన్ & డైరెక్టర్లు, అనుబంధ సంఘాల అధ్యక్షులు & సభ్యులు, జెసిఎస్ మండల కన్వీనర్లు, సచివాలయం కన్వీనర్లు,గృహ సారథులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో వైభవంగా ప్రతిష్ఠా జయంతి ఉత్సవాలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పట్టణంలో ప్రసిద్ధి చెందిన శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం ఆధ్వర్యంలో అమ్మవారి ప్రతిష్ఠా శతజయంతి ఉత్సవాలు ఆదివారం శ్రీకాకుళం శ్రీచక్ర శ్రీ రాజరాజేశ్వరి దేవి ఆశ్రమ పిఠాధిపతి గురువుగారు శ్రీ తేజోమూర్తుల బాల భాస్కర్ శర్మ ఆయనకు ఆలయం మర్యాదలు తో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అమ్మవారికి గురువుగారు ప్రత్యేక పూజలు చేశారు.ఆలయ కమిటీ సభ్యులు స్వాగతం పలికారు. ఆలయ మండపములో లలిత సహస్రనామ స్తోత్రం శ్రీ చక్రములకు కుమార్ 500 మంది మహిళల స్వహస్తములతో శ్రీ చక్రములకు కుంకుమ పూజభక్తులు నిర్వహించారు. గురువుగారు లలితా సహస్ర పారాయణము, ఖడ్గమాల సూత్ర పారాయణం ఎంతగానో ఆకట్టుకుంది.

ఈ కార్యక్రమంలో. ప్రతిష్ట శత జయంతి ఉత్సవములచైర్మన్ కోరుకొండ బుచ్చిరాజు, కో చైర్మన్ డాక్టర్ గ్రంధి శేఫు కుమార్, ఆలయ అధ్యక్షులు బిళ్ళపాటి కృష్ణ కుమార్, కార్యదర్శి కొరుపోలు జగదీశ్వరరావు, కోశాధికారి శ్రీధరాల సోమరాజు. ఉత్సవ కమిటీ చైర్మన్ వుప్పల శ్రీనివాసరావు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ రూపురేఖలు మార్చేవి తొమ్మిది గ్యారెంటీలే



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర భవిష్యత్ తో పాటు ఏపీ రూపురేఖలు మార్చే శక్తి కాంగ్రెస్ పార్టీద్వారా సాధ్యమని యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొయ్య రామకృష్ణ యాదవ్ అన్నారు. తెలంగాణాలో ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఆరు గ్యారెంటీ పథకాలను పెట్టిన కాంగ్రెస్ ఏపీలో తొమ్మిది పథకాలను ప్రవేశపెట్టడం ఆనందంగా ఉందన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హెూదా తో పాటు, కేజీ టూ పీజీ విద్యార్థులకు ఉచిత విద్య, ప్రతి పేదకుటుంబంలో ఒక మహిళకు నెలకు 8,333 రూపాయలు చొప్పున ఏడాదికి లక్ష రూపాయలు అందేలా అద్భుతమైన మహిళా మహాలక్ష్మి పథకాన్ని తీసుకొస్తున్నారని కొయ్య చెప్పారు. రెండు లక్షల వరకు రైతులకు రుణమాఫీ, ఉపాధి హామీ కూలీలకు దినసారి కూలీ 400తగ్గకుండా మరో గ్యారంటీ పెట్టారని రామకృష్ణ చెప్పారు. రాష్ట్రంలో ఇళ్ల లేని కుటుంబం ఉండకూడదనే ఉద్దేశ్యం తో 5లక్షల ఇళ్ల నిర్మాణం చేపట్టి ప్రతి పేదవాడికి అందించే అద్భుతమైన పథకాన్ని కాంగ్రెస్ తీసుకొస్తుందని యాదవ్ స్పష్టం చేసారు. ఫించన్ పథకాన్ని ఓ వరంగా మారిపోనుందని దీని ద్వారా వితంతువులకు, వృద్దులుకు నెలకు 4 వేలు, వికలాంగులకు 6 వేలు ఇవ్వనున్నారని తెలిపారు. ముఖ్యంగా గత పదేళ్లుగా టీడీపీ, వైసీపీ పార్టీల చేతుల్లో మోసపోయిన నిరుద్యోగ యువతకు కేంద్ర ప్రభుత్వం ద్వారా అధికారం లోకి వచ్చిన మొదటి ఏడాది 30లక్షలు ఉద్యోగాలు, రాష్ట్ర ప్రభుత్వం 2.25లక్షలు ఉద్యోగాలు ఇవ్వనున్నట్లు గ్యారెంటీ పథకాలు సిద్ధం చేసారని ఈ పథకాలు తో పాటు కర్ణాటక, తెలంగాణాలో నేతలు కృషి తో ఆయా రాష్ట్రాల్లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు.

## బోరివంక వసతి గృహంపై ఆరోపణలు

**శ్రీకాకుళం, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో వున్న వసతి గృహాల్లో కెల్లా బోరివంక వసతి గృహం నిర్వహణపై పలు ఆరోపణలు పెల్లుబికాయి. ఈ వసతి గృహంలో గత మూడు సంవత్సరాలుగా పనిచేస్తున్న వార్డెన్ విద్యార్థుల వివరాలు తెలియజేయడంలో మతలబు చేస్తున్నట్లు చెప్పుకొంటున్నారు. నిధులు దారి మళ్లుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.అయితే రికార్డుల్లో మాత్రం ఉన్నట్లు చూపించి నిధులను భారీగా దండుకుంటున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్ సమగ్ర దర్యాప్తునకు ఆదేశాలు జారీ చేయాలని పలువురు కోరారు.

## సిమ్మునాయుడు ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** సింగ్ హెూటల్ జంక్షన్ లో ఉన్న భవన నిర్మాణ కార్మికులు సిమ్మ నాయుడు అధ్యక్షతన చలివేంద్రం ప్రారంభించారు.

అప్పన్న మొదట మంచినీళ్ళని సీల్ ఓపెన్ చేసి కార్యక్రమం మొదలుపెట్టగా భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు కె.నర్సింగరావు మొదటగా గ్లాస్ తో నీళ్ల తీసుకొని అధ్యక్షులు సింగనాయుడుకి అందజేశారు.

అనంతరం కె.నరసింగరావు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సింగ్ హెూటల్ జంక్షన్లో ఉన్న భవన నిర్మాణ కార్మికులు చలివేంద్రాన్ని వారు సమస్యలతో పాటు ప్రజాహిత కార్యక్రమంలో పాల్గొంటున్నారని తెలియజేశారు. అధ్యక్షులు సిమ్ము నాయుడు మాట్లాడుతూ ఈ చలివేంద్రం మే 20 వరకు కొనసాగుతుందని ఆ తరువాత మజ్జిగ కేంద్రం ఏర్పాటు చేస్తామని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో నాయకుల లక్ష్మణరావు మహిళా నాయకులు పార్వతి రామలక్ష్మి ఇంకా పెద్ద మొత్తంలో భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు వీరితోపాటు జగ దాంబ జోన్ CITU నాయకులు చంద్రమౌళి పాల్గొన్నారు.

# ఋషికొండ బీచ్ లో యువకులను కాపాడిన లైఫ్ గార్డులు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రుషికొండ సముద్ర తీరంలో మునిగిపోతున్న హైదరాబాదు కు చెందిన ఇద్దరు యువకులను ఆదివారం జీవీఎంసీ లైఫ్ గార్డులు రక్షించి వారి ప్రాణాలను కాపాడారని జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ ఆదివారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.

రుషికొండ సముద్ర తీరంలో హైదరాబాదు ప్రాంతానికి చెందిన రాజు వయస్సు 26, సునీల్ కుమార్ వయస్సు 25 సముద్రంలో స్నానాలకు వెళ్లి అలలకు చిక్కుకొని లోపలికి వెళ్ళిపోతు కేకలు పెడుతున్న వారిని జీవీఎంసీ లైఫ్ గార్డులు సతీష్ ,రాజు సకాలంలో స్పందించి వారిని రక్షించి, ఒడ్డుకు చేర్చి వారి ప్రాణాలను కాపాడారని కమిషనర్ తెలిపారు.

విశాఖ నగరానికి విచ్చేస్తున్న సందర్శకులు, పర్యాటకులు, నగర ప్రజలు నగరంలో గల సముద్ర తీర ప్రాంతాల్లో సరదాగా స్నానాలు చేసేందుకు వెళ్ళి ప్రాణాలను పోగొట్టుకుంటున్నారన్నారు. జీవీఎంసీ ఏర్పాటుచేసిన లైఫ్ కార్డులు నిత్యం నిఘాతో పరిశీలిస్తూ వారి ప్రాణాలను కాపాడుతున్నారని ఆయన తెలిపారు. బీచ్ అందాలను ఆహ్లాదకరంగా ఆస్వాదించాలని , సముద్ర లోతుల్లోకి వెళ్లి ప్రాణాలను పోగొట్టుకోరాదని కమిషనర్ సందర్శకులకు పత్రికా ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు.

# ఉమ్మడి ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ విజయానికి అందరూ సహకరించాలి : మాజీ మంత్రి దాడి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** తన రాజకీయ గురువు దాడి వీరభద్రరావు అని అనకాపల్లి పార్లమెంటు నియోజకవర్గం టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి అభ్యర్థి సీఎం రమేష్ అన్నారు. టీడీపీ మాజీ మంత్రి దాడి వీరభద్ర రావు ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సమావేశంలో సీఎం రమేష్ మాట్లాడుతూ ముప్పై ఏళ్ల కిందట తాను రాజకీయాల్లోకి ప్రవేశించేనాటికి వీరభద్రరావు ఒక పెద్ద రాజకీయవేత్తగా ఉన్నారని, రాష్ట్రంలో అశోక్ గజపతిరాజు, వీరభద్రరావుల వంటి నాయకులను చూసి తను ఎంతో నేర్చుకున్నానని అన్నారు. కూటమి అభ్యర్థిగా నిలుచున్న తనకు తమ అండ దండలు ఎంత అవసరమని అన్నారు. ఈ ఎన్నికల్లో పార్లమెంటు సభ్యునిగా తమ సంపూర్ణ మద్దతు అందించి తన విజయానికి సహకరించాలని కోరారు. తాను ఎంపీగా గెలిస్తే వీరభద్రరావు సలహాలు, సూచనల మేరకుముందుకు వెళతానని అన్నారు. మాజీ మంత్రి దాడి వీరభద్రరావు మాట్లాడుతూ ఉమ్మడి ఎంపీ అభ్యర్థిగా సీఎం రమేష్ రావడం అభినందనీయమన్నారు. ఎంపి అభ్యర్థి రమేష్ మన మనిషి అని, గెలిచిన తరువాత ఎంపీగా మనతోనే ఉంటారని, ప్రజలతో కలిసిమెలిసి ఉంటారని అన్నారు. టీడీపీ, జనసేన, బీజేపీలకు వేర్వేరు ఎన్నికల కార్యాలయాలు ఉండరాదని అన్నింటికి కలిపి ఒకే చోట ఉమ్మడి కార్యాలయం ఏర్పాటుచేసుకోవాలని సూచించారు. టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జి పీలా గోవింద సత్యనారాయణ అధ్యక్షతన ఉండాలన్నారు. మాజీ ఎమ్మెల్సీ పీవీఎస్. మాధవ్ మాట్లాడుతూ దాడి వీరభద్రరావు రాష్ట్రంలో పేరుపొందిన నాయకుడని, నీతి నిజాయతీ కలిగిన రాజకీయాలు చేశారన్నారు. అనకాపల్లి నియోజకవర్గంలోని ఏ గ్రామంలో చూసినా ఆయన గుర్తింపు కలిగి ఉన్నారన్నారు.

రోడ్లు, పక్కా ఇళ్ల నిర్మాణం, వంతెనలు, ఆసుపత్రి ఏర్పాటు ఇలా ఎంతో అభివృద్ధిని చేశారన్నారు. తాను రాజకీయా ల్లోకి ప్రవేశించిన తరువాత ఆయన్ని చూసి ఎంతో నేర్చుకున్నానని చెప్పారు. కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఇన్చార్జి పీలా గోవింద సత్యనారాయణ, బీజేపీ జిల్లా అధ్యక్షులు ద్వారపూడి పరమేశ్వరరావు, కర్రి దివాకరరావు, కొణతాల సత్యనారాయణ, మళ్ల సీతారాం, కాండ్రేగుల కృష్ణఅప్పారావు, మళ్ల రాజా, బొడ్డపాటి చినరాజారావు, కోటిపల్లి జేజి బాబు, మల్లు రమణబాబు, వామాల కాశీ, శిలపరశెట్టి బాబీ, కర్రి శివుడు, కొట్ని ఉమ, భీశెట్టి హేమ, విల్లూరి రాము, దాడి అభిమానులు, మూడు పార్టీల కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అవ్వ తాతలకు ఇంటి వద్దే పెన్షన్లు అందజేయాలి



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఇంటి వద్దకే పాత పద్ధతిలో అవ్వ తాతలకు పింఛన్లు పంపించి అందజేయాలని జనసేన టిడిపి బిజెపి అనకాపల్లి అసెంబ్లీ నియోజకవర్గం ఉమ్మడి అభ్యర్థి మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ డిమాండ్ చేశారు ..రింగ్ రోడ్ లోని జనసేన కార్యాలయంలో ఆయన పత్రిక విలేకరులతో మాట్లాడారు... పింఛన్ల పంపిణీకి వాలంటీర్లను వినియోగించవద్దని కోర్టు ఇచ్చిన ఆదేశాలను సాకుగా చూపి పింఛన్లు నిలుపుదల చేయాలని చూడటం సమంజసం కాదన్నారు... వాలంటీర్లు లేకపోతే ఇతర ఉద్యోగులు సచివాలయ సిబ్బంది తదితరులను వినియోగించి పింఛన్లు ఇంటింటికి పంపిణీ చేయొచ్చని చెప్పారు.. కానీ ప్రతిపక్షాలపై నెపం మోపి వారిని చెడ్డ చేసేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వికృత రాజకీయ క్రీడకు తెర లేపారని విమర్శించారు.. పింఛన్ల పంపిణీ విధానంలో కూడా కక్ష సాధింపులకు పాల్పడడం సమంజసం కాదన్నారు .. తన స్వలాభం కోసం ప్రజలను ఇబ్బంది పెట్టడం తగదన్నారు ..66 లక్షల మంది పెన్షనర్లకు పెన్షన్లు అందే చర్యలు చేపట్టాలని రామకృష్ణ డిమాండ్ చేశారు .. బిజెపి అభ్యర్థిగా అనకాపల్లి నుండి కూటమి తరపున పోటీ చేస్తున్న సీఎం రమేష్ మాట్లాడుతూ ప్రతి విషయాన్ని రాజకీయం చేయడం ప్రభుత్వానికి తగదన్నారు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని విమర్శించారు.. రాష్ట్రంలో జూన్ 4న తర్వాత వైసిపి నిర్వీర్యం అవుతుందని చెప్పారు. తెలుగుదేశం అనకాపల్లి ఇంచార్జ్ పిలా గోవింద సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి వైసీపీ కార్యకర్తల వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేసి వైసీపీలో చేరాలని సూచించారు. లోక్సత్తా రాష్ట్ర అధ్యక్షుడు బాబ్జి బిజెపి జిల్లా అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పొందుతున్న పైశాచిక ఆనందం కేవలం రెండు నెలలు మాత్రమే సాగుతుందన్నారు ఈ కార్యక్రమంలో, కార్పొరేటర్ చిన్నతల్లి, మాదంశెట్టి నీలబాబు బొలిశెట్టి శ్రీనివాసరావు, బొడ్డేడ జోగినాయుడు, బుదిరెడ్డి చిన్న.దూలం గోపి పాల్గొన్నారు.

# గాయత్రీ విద్యా పరిషత్‌లో అస్త్ర 2024 ముగింపు వేడుక




విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): రుషికొండలోని గాయత్రీ విద్యా పరిషత్ డిగ్రీ మరియు పీజీ కోర్సుల కోసం నిర్వహించిన జాతీయ స్థాయి మేనేజ్‌మెంట్ విద్యార్థి సదస్సు అయిన అస్త్రా 2024 యొక్క వాల్డిక్టరీ ఫంక్షన్ మార్చి 31, 2024న ముగిసింది, రెండు రోజుల పూర్తి లెర్నింగ్, నెట్‌వర్కింగ్ మరియు ప్రేరణతో ముగిసింది. 32 కళాశాలల నుండి మరియు 400 మందికి పైగా విద్యార్థుల భాగస్వామ్యంతో, అస్త్రా 2024 యువ మేనేజ్‌మెంట్ ఔత్సాహికుల అపారమైన ప్రతిభను ప్రదర్శించింది. కార్యక్రమంలో విభిన్న శ్రేణి అధికారిక మరియు అనధికారిక కార్యకలాపాలు ఉన్నాయి, ఇది ఆసక్తిగల విద్యార్థులకు వారి నైపుణ్యాలను ప్రదర్శించడానికి వేదికను అందించింది.

ఆచార్య ఎస్.రజనీ జీ, ప్రిన్సిపాల్ గాయత్రీ విద్యా పరిషత్ పాల్గొనేవారిని వారి అంకితభావానికి అభినందించారు మరియు అస్త్రా 2024 తన మరియు పాల్గొనేవారి ప్రయాణానికి నాంది అని హైలైట్ చేశారు.

ఆచార్య పి.వి. శర్మా జీ, రీసెర్చ్ డైరెక్టర్ గాయత్రీ విద్యా పరిషత్ భావి నాయకులను పోషించడంలో అస్త్రం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు మరియు గాయత్రీ విద్యా పరిషత్ శాఖలలో మొక్కలు పంచుకున్నారు. మిస్టర్. సమస్యల పరిష్కారం, సృజనాత్మకత మరియు నిర్వహణ నైపుణ్యాలపై దృష్టి సారించి, సానుకూల మార్పును తీసుకురావడానికి వారి నైపుణ్యాలను ఉపయోగించుకోవాలని రాజేష్ గ్రాంధి పాల్గొనేవారిని ప్రోత్సహించారు.

అస్త్రా 2024 ముగిసే సమయానికి, గాయత్రీ విద్యా పరిషత్ కళాశాల వారసత్వంలో మరో విజయవంతమైన అధ్యాయాన్ని గుర్తు చేస్తూ, డైనమిక్ మేనేజ్‌మెంట్ రంగంలో శ్రేష్ఠతను సాధించాలనే సంకల్పంతో పాల్గొనేవారు గొప్ప అనుభవాలు మరియు నూతన సంకల్పంతో బయలుదేరారు.

# ఎన్నికలలో ఓటు వేసేందుకు దివ్యాంగులు, వృద్ధులకు తగిన సౌలభ్యం



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): రానున్న సార్వత్రిక ఎన్నికలలో అర్హులందరూ ఓటు హక్కు వినియోగించుకునేందుకు అవసరమైన సౌకర్యాలు, సౌలభ్యం కల్పించడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టరు రవి పట్టన్ శెట్టి తెలిపారు. కలెక్టరు కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటువంటి సౌలభ్యం తప్పక వినియోగించుకునే విధంగా వృద్ధులు, దివ్యాంగులకు క్షుణ్ణమైన అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. ఆయా వర్గాలకు చెందిన అధికారులు, సంస్థల ప్రతినిధులు ఎన్నికల యంత్రాంగానికి తమవంతు సహాయ సహకారాలు అందించాలన్నారు. 85 సం.లు నిండిన వృద్ధులు, పోలింగ్ బూత్ నకు వచ్చేందుకు వీలుకాని దివ్యాంగులు వారి ఇంటివద్దే వోటుహక్కు వినియోగించుకునే సౌకర్యాన్నివినియోగించుకునేలా చూడాలన్నారు. ఈ ప్రక్రియకు ముందుగా ఫారం-20లో బిఎల్వో ద్వారాదరఖాస్తు చేసి అనుమతి తీసుకోవాలన్నారు. మొబైల్ యాప్ ద్వారా కూడా ధరఖాస్తు చేసుకోవచ్చన్నారు. అయితే ఒకసారి అనుమతి పొందినట్లయితే ఇంటివద్దే వోటు చేయవలసి వుంటుందన్నారు. దివ్యాంగులకు సహాయకుల విషయంలో కుడా ఇవే షరతులు వర్తిస్తాయని తెలిపారు. అయితే ఈ వోటింగ్ ప్రక్రియ వలన రహస్య వోటింగ్ కు భంగం కలుగదని వివరించారు. అంధుల సౌకర్యం కొరకు బ్రెయిలీ లిపిలో వుండే మోడల్ బ్యాలట్ పేపరు, ఒరిజనల్ బ్యాలట్ పేపరు సరఫరా చేస్తున్నట్లు చెప్పారు. సహాయకుల విషయంలో రాజకీయ పార్టీల ప్రమేయం ఏమాత్రం వుండదన్నారు. ఈ విషయమై పి.వో.లకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో డిఎంఅండ్ హెచ్ వో డాక్టర్ ఏ హేమంత్, డి.ఈ.వో. ఎం.వెంకట లక్ష్మమ్మ , సాంఘిక సంక్షేమ శాఖ డిడి అజయ్ బాబు, దివ్యాంగ శాఖ ఎ.డి. జివిబి జగదీష్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు డి.రామ్మూర్తి, ఎమ్.వి.ఎస్.ఎస్. అధ్యక్షులు పి.ఎస్.టి. పట్నాయక్, బిసిటి కార్యదర్శి బి.శ్రీరామమూర్తి, వి.సి.ఎ.పి. అధ్యక్షులు కె. వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# గంటపాటు మౌన దీక్షలో కొణతాల





అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అవ్వ తాతలకు పెన్షన్ పంపిణీ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కక్షపూరిత వైఖరికి నిరసనగా బిజెపి జనసేన టిడిపి ఉమ్మడి అభ్యర్థి కొణతాల రామకృష్ణ గంటపాటు మౌన దీక్ష నిర్వహించారు రింగ్ రోడ్డు పార్టీ కార్యాలయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి దీక్షలో పాల్గొన్నారు. నోటికి నల్లరిబ్బన్ కట్టుకుని నిరసనలో కూర్చున్నారు ఆయనతోపాటు జనసేన టిడిపి బిజెపి నాయకులు పాల్గొన్నారు. వివిధ ప్రాంతాల నుండి వందలాదిమంది విచ్చేసి మౌన దీక్షకు సంఘీభావం ప్రకటించారు. దీక్షకు ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ సంఘీభావం తెలిపారు. కొణతాల తో పాటు లోక్సత్తా అధ్యక్షుడు బీశెట్టి బాబ్జి ,జిల్లా బిజెపి అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, జనసేన నాయకులు బుదిరెడ్డి చిన్న దూలం గోపి, గల్లా కొండలరావుతో మళ్ల సురేంద్ర బొడ్డేడ జోగినాయుడు బిజెపి నాయకులు అప్పలరాజు తెలుగుదేశం నాయకులు పలువురు కౌన్సిలర్లు ఎంపీటీసీలు వివిధ పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు అభిమానులు సంఘీభావం తెలిపిన వారిలో ఉన్నారు.

# ఈస్టర్ పండుగ సందర్భంగా ప్రసూతి ఆసుపత్రిలో రొట్టెలు పంపిణీ






పాడేరు, (విశాఖ సమాచారమ్): ప్రపంచ శాంతి దూత యేసు క్రీస్తు సర్వజనులకు ప్రేమ చూపిన కరుణామయుడు క్రీస్తు అని బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి రవికుమార్ పెనుమాక అన్నారు. ఈస్టర్ పర్వ దినాన్ని సందర్భంగా బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి పెనుమాక రవికుమార్ అధ్వర్యం లో పాడేరు ప్రసూతి కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు రొట్టెలు పంపిణీ చేశారు,ఈ కార్యక్రమంలో పాడేరు నిబంధన ప్రార్థన మందిరం దైవజనులు వై వై రత్నం హాజరయ్యారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీస్తు పాపుల కొరకు శిలువ పై మరణించి మూడవ రోజు సజీవంగా లేచిన రోజు క్రిస్టియన్ సమాజం ఈస్టర్ పండుగ ను పవిత్ర పర్వ దినంగా ప్రత్యేక ప్రార్థనలు చేసి ఆయన రెండవ రాకడకు ప్రపంచంలో ప్రతీ ఒక్కరూ వారి పాపములు ఒప్పుకుని ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు అని తెలిపారు, ప్రపంచ శాంతి స్థాపనకు మరోసారి క్రీస్తు రానున్నారు అని అందరు నమ్మాలి అని కోరారు, ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాపిటి రాజు, బీజేపీ జిల్లా మహిళా విభాగం సలహాదారు లకే స్వాతి ,బీజేపీ మండల అధ్యక్షుడు పాంగి రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం పాలన నచ్చలేదని రాజీనామా చేస్తున్నాం: గాడు వెంకటప్పడు



భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖపట్నం జిల్లా భీమునిపట్నం మండల జడ్పీటీసీ సభ్యులు గాడు వెంకటప్పుడు తగరపువలస లో ఒక ప్రవేట్ హోటల్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో జడ్పీటీసీ గాడు వెంకటప్పుడు ప్రస్తుత వైఎస్సార్ సీపీ పార్టీ ప్రభుత్వ విధానాలు మరియు కక్ష సాధింపు చర్యలు తో పాటు రాష్ట్రాన్ని అదోగతి పాలు చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విధానాలు నచ్చకపోవడంతో జడ్పీటీసీ గాడు వెంకటప్పుడు వైఎస్సార్ సీపీ పార్టీకి మరియు జడ్పీటీసీ పదవికి కూడా రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు వెంకటప్పుడు తో పాటు భీమునిపట్నం మండలం లోని 8 గ్రామ పంచాయతీ లో వివిధ హోదాల్లో గల సింగనబంధ సర్పంచ్ గాడు వెంకటనారాయణ సింగనబంధ ఎంపీటీసీ, తుపాకుల పైడిరాజు తాళ్లవలస ఉప సర్పంచ్ బుజ్జిరాజు సత్యన్నారాయణ దాకమర్రి ఉపసర్పంచ్ కంతుభుక్త రమావతి మజ్జివలస ఉప సర్పంచ్ నీలాపు అనసూయ మజ్జివలస డైరెక్టర్ గాడు తాతినాయుడు,మాజీ సర్పంచ్లు కరుబుక్త జోగినాయుడు, మజ్జి వెంకటరావు,కంతుభుక్త వెంకన్న, మాజీ ఎంపీటీసీలు మొకర సూర్యకాంతం,మజ్జి అప్పలకొండ చెల్లురు వెంకటరావు,కనకల సన్యాసమ్మ మరియు గ్రామ సచివాలయం కన్వీనర్లు నీలాపు సూర్యనారాయణ,మజ్జి వెంకటరావు గాడు తాతినాయుడు, కంతుభుక్త వెంకన్న, మాజీ pacs వైస్ చైర్మన్ కనకల వెంకటరమణ,మాజీ pacs డైరెక్టర్ గుడ్డాల ఎల్లయ్య మరియు వివిధ గ్రామంలో గల వార్డుమెంబెర్లు 32 మంది మరియు వివిధ హోదాలో ఉన్న క్రియాశీల కార్యకర్తలు కూడా తమ పదవులతో పాటు వైఎస్సార్ సీపీ పార్టీకి రాజీనామా చేసారు.

# అరకు వేలి లో బీజేపీ ఎన్ ఏ డి ఉమ్మడి అభ్యర్థుల గెలుపుకు అందరూ మద్దతు ఇవ్వండి



పాడేరు, (విశాఖ సమాచారమ్): టీడీపీ, జనసేన బీజేపీ కూటమిలో అరకు వేలి అసెంబ్లీ, అరకు పార్లమెంట్ అభ్యర్థులు కు మద్దతు ఇవ్వండి గిరిజన ప్రాంతాల్లో మారుమూల గ్రామాల్లో ప్రజలు కు అందుబాటులో ఉండి అభివృద్ధి చేస్తానని బీజేపీ అరకు వేలి అసెంబ్లీ అభ్యర్థి పాంగి రాజారావు ప్రజలు ను కోరారు, ఆయన ఆదివారం ముంచింగి పుట్ ,పెదబయలు టీడీపీ, జనసేన కార్యకర్తలు నాయకులు తో ఆయన సమావేశమయ్యారు.

ఈ సందర్భంగా ముంచింగి పుట్, పెదబయలు కార్యకర్తలు తో మాట్లాడుతూ బీజేపీ గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి కి నిధులు అత్యధిక శాతం కేంద్రం ప్రభుత్వం ఇస్తున్న నిధులు తో మాత్రమే గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి జరుగుతుంది అని రాబోయే ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దింపాలని,గిరిజన ప్రాంతాల్లో పంచాయతీ నిధులు సైతం పక్కదారి పడుతోంది అని వైసీపీ ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు సైతం నవరత్నాలకు మళ్లించి గిరిజన ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు లేక సుదూర ప్రాంతాల్లో కి వలసలు వెళ్లి కొంతమంది ఈ ప్రాంతానికి చెందిన వాళ్ళు సైతం పని విభాగంలో మరణించిన సంఘటన లు ఉన్నాయని,రాబోయే ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వాన్ని డా,, బి అర్ అంబెడ్కర్ ఇచ్చిన ఓటుతో ప్రభుత్వాన్ని దించాలని ఆయన కోరారు, కేంద్రం లో మరోసారి ప్రధానమంత్రి నరేద్ర మోడీ ప్రభుత్వం ఖచ్చితంగా రానున్నది అని కేంద్రం లో 400 ఎంపీ సీట్లు వచ్చే లా ప్రజలు అరకు ఎంపీ ,ఎమ్మెల్యే అభ్యర్థులుకు మీ అమూల్యమైన ఓటు కమలం గుర్తు పై రెండు ఓట్లు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని ఆయన కోరారు,ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఎల్ చిన్ని,జనసేన నాయకులు కార్యకర్తలు బీజేపీ నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు.



# రాజ్యాధికారంలో భాగస్వామ్యం




విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): దేశంలో ఉన్న దాదాపు కోటి మందికి పైగా జనాభా ఉండి ఓటర్ల లో 20 శాతం పైగా ఉన్న 21 రకాల వైకల్యం కలిగిన దివ్యాంగుల హక్కుల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక మ్యానిఫెస్టోను అన్ని రాజకీయ పక్షాలు కూడా రాబోయే ఎన్నికల్లో తమ తమ పార్టీల మ్యానిఫెస్టోలో చేర్చాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. ఈమేరకు విశాఖ డాబా గార్డెన్స్ లోని అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో వికలాంగుల నెట్వర్క్ , పూర్ణమిధం నిర్వహణలో నేషనల్ సెంటర్ ఫర్ ప్రమోషన్ ఆఫ్ ఎంప్లాయిమెంట్ ఫర్ డిసెబుల్డ్ పీపుల్ (న్యూ ఢిల్లీ) సౌజన్యంతో ఏర్పాటు చేసిన

దక్షిణ భారత ప్రాంతీయ సదస్సులో "రాజకీయ క్షేత్రంలో దివ్యాంగుల పాత్ర" అన్న అంశంపై జరిగిన సెమినార్ లో రెండు రాష్ట్రాల ప్రతినిధులు, పలు వికలాంగుల హక్కుల సంఘాల నేతలు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సెమినార్ లో పాల్గొన్న పలువురు వక్తలు మాట్లాడుతూ, వికలాంగుల హక్కులలో భారత దేశం గణనీయమైన ప్రగతి సాధించినప్పటికీ ,వికలాంగులను రాజకీయంగా చేర్చుకోవడం ఒక సవాలుగా మారి,10 మిలియన్లకు పైగా నమోదిత ఓటర్ల తో రాబోయే ఎన్నికల్లో గణనీయమైన ఎన్నికల శక్తిని సూచిస్తారని, అందుకు వారికి రాజ్యాధికారం లో భాగస్వామ్యం కల్పించాలని,దేశంలో కోటికి మందికి పైగా జనాభా ఉన్న వికలాంగుల అభివృద్ధి కోసం సమగ్రమైన మ్యానిఫెస్టోను దాదాపు 15 వేల మంది వ్యక్తుల సలహాలతో తయారు చేశామని,ఇది సక్రమంగా అమలు కావాలంటే ప్రతి రాజకీయ పార్టీలు కూడా వికలాంగుల కోసం తమ మ్యానిఫెస్టోలో ఈ పది అంశాలను చేర్చాలని పలువురు డిమాండ్ చేశారు.

రాబోయే ఎన్నికల్లో కూడా 21 రకాల వికలాంగులను పోలింగ్ బూత్ ల వారీగా గుర్తించి వారి వారి వైకల్యాలు బట్టి అనుకూల ఓటింగ్ సౌకర్యాలు కల్పించాలని ఎన్నికల అధికారులను కోరారు. ఈ సందర్భంగా వికలాంగుల మ్యానిఫెస్టో పోస్టర్‌ను, ప్రతిని ఆవిష్కరించారు. ఈ సెమినార్ కార్యక్రమం లో న్యూ ఢిల్లీ కి చెందిన ఎన్.సి.పి. ఇ.డి.పి. ప్రతినిధి అక్షయ్, జాతీయ వికలాంగుల నెట్వర్క్ తెలుగు రాష్ట్రాల ఇంచార్జీ నల్గొండ శ్రీనివాసులు, సంస్థ ప్రతినిధి ఇనుముల సతీష్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంచార్జీ జీలకర్ర రమణ, పూర్ణమిధం సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు కావ్య పూర్ణిమ, వైజాగ్ వలంటీర్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.సతీష్ , పలు వికలాంగ సంఘాల ప్రతినిధులు, ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఓటమి భయంతో చంద్రబాబు కూటమి



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ప్రతినెలా ఒకటవ తేదీ తెల్లవారక ముందే అవ్వాతాతలకు వికలాంగులకు వితంతువు లకు పెన్షన్ అందించి వారి కళ్లలో ఆనందం వారి మొహంలో చిరునవ్వులు చిందించిన ఘనత వైయస్ జగన్ మోహన్ రెడ్డిఅని అనకాపల్లి వైఎస్ఆర్సిపి పట్టణ అధికార ప్రతినిధి ఆళ్ల నాగేశ్వర రావు అన్నారు.

చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ లు హై కోర్టులో కేసులు వేసి ఢిల్లీ లో ఈసీ కి పిర్యాదు చేసి పెన్షన్ లబ్ధిదారులను బాధపెట్టడం తప్ప మీరు సాధించిందేంటని ప్రశ్నించారు.

ప్రతినెలా ఒకటవ తేదీ పెన్షన్ పై ఆధార పడి ఆశగా ఎదురు చూసే అవ్వాతాతలు వికలాంగులు వితంతువులు ను ఇబ్బంది పెట్టి నీచ రాజకీయాలు చేయటం సరియైన పద్ధతి కాదని రాష్ట్ర ప్రజలు అందరూ గమనిస్తున్నారని రాబోయే ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పే రోజు వస్తుందని మరలా పేదల ప్రభుత్వం వైఎస్ఆర్సిపి అధికారం లోకి రావటం ఖాయమని మరలా జగన్ మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేయడానికి ఈ రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆళ్ల నాగేశ్వర రావు అన్నారు.

## ఘనంగా సీతారాములు విగ్రహ ప్రతిష్ట



పరవాడ, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ పరిధి 79 వ వార్డు దేశపాత్రునిపాలెంలో సోమవారం శ్రీ అభయ రామ సీతా లక్ష్మణ, ఆంజనేయ స్వామి వారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పెందుర్తి శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ కు అంజిరెడ్డి, వినోద్ ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే స్వామివారి దర్శనం చేసుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఆలయం వద్ద ఏర్పాటుచేసిన భారీ అన్న సమారాధన ప్రారంభించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సీఈసీ సభ్యులు పైల శ్రీనివాసరావు , జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రామనాయుడు , మండల పార్టీ అధ్యక్షులు కోన రామారావు, మండల జె సి ఎస్ కన్వీనర్ వెన్నెల సన్యాసిరావు, దేవిరెడ్డి వెంకట్ రమణ, పెందుర్తి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పైల అప్పలనాయుడు, మేడిశెట్టి ఈశ్వరరావు, రేబాక నరేష్, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ రెబల్ ఎమ్మెల్యే అభ్యర్థి సివేరి అబ్రహం

అరకులోయ, (విశాఖ సమాచారమ్): అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం బొర్ర,కొనపురం పంచాయతీలో కటికి, కొనపురం తదితర గ్రామల్లో ఆదివారం అబ్రహం పర్యటించారు. గిరిజనులతో సమావేశం నిర్వహించి వారితో మాట్లాడారు మీ సమస్యలు తెలిసినవాడిగా మీ ముందుకు వస్తున్న రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో తనను గెలిపిస్తే మీకు తోడుగా ఉండి ప్రతి సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తానని అబ్రహం తెలిపారు.మేమంతా మీ వేంటే ఉండి మీ గెలుపునకు తోడుగా ఉంటమంటూ ప్రజలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దివంగత నేత మాజీ ఎమ్మెల్యే సివేరి సోమ తనయుడు సివేరి సురేష్, మాజీ వైస్ సర్పంచ్ శెట్టి జగన్నాథ్,వార్డ్ మెంబర్ దారువు,చిన్న,రెబల్ కార్యకర్తలు రాజు,శోభన్, జానీ,వేంకట్, ఆనంద్, పూర్ణ, మోహన్, తదితరులు పాల్గొన్నారు.

# పదవి అంటే అధికార పెత్తనం కాదు : అవంతి



భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): అవంతి రాజకీయ బాట ఎప్పుడూ ప్రజా హితమే - ప్రజాశ్రేయస్సే అంటూ ప్రజలు కోసం వారికి మంచి చేయడానికి అహర్నిశలు శ్రమిస్తామనే లక్ష్యం తో 14వ ఈరోజు కూడా గెలుపే లక్ష్యంగా ఎన్నికల ప్రచారం లో దూసుకుపోతున్న అవంతి.

భీమిలి లో ఎవరు పోటీ చేసినా - ప్రత్యర్థి ఎవరైనా సరే మేమంతా ఓటు వేసేది ఫ్యాన్ గుర్తు పై - గెలిపించేది నిరంతర ప్రజా సేవకుడైన అవంతి నే అంటూ తమ మనసులో ఉన్న మాటను సంతోషం తో భయట పెట్టిన భీమిలి మండలం వాసులు.

నిరంతరం ప్రజలు మద్యలో ఉండే అవంతి నే గెలుపించుకుంటాం అంటున్న ప్రజలు.

14వ రోజు ఎన్నికలు ప్రచారం లో భాగంగా భీమిలి యం.పి.పి వాసు రాజు దాకమర్రి సర్పంచ్ చెల్లూరి పైడప్పడు గారు ఆధ్వర్యంలో భీమిలి నియోజకవర్గం వైసిపి పార్టీ యం యల్ఏ అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాస రావు ఎన్నికల ప్రచార కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది.

ప్రచార కార్యక్రమం కి విచ్చేసిన అవంతి కి నాయకులు ఘనంగా సాదర స్వాగతం పలకడం జరిగింది.

ఈ 5ఏళ్ళు లో వైసిపి ప్రభుత్వం లో జగనన్న పాలనపై మీ అభిప్రాయం తెలుపమని ప్రజలను అవంతి అడగగా ఇచ్చిన మాట ప్రకారం మాట తప్పకుండా మడం తిప్పకుండా ఆసరా తమ ఖాతాల్లో జమ చేసినందుకు సంతోషం తో ప్రజలు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ని భీమిలి యంయల్ఏ గా మిమ్మల్ని అఖండ మెజారిటీతో గెలిపించకుంటామని జై జగన్ జై అవంతి అంటూ నినాదాలతో హోరెత్తించి మళ్ళీ జగనన్నే రావాలి భీమిలి లో మీరే కావాలి అప్పుడే మా బ్రతుకులు మారాలి అంటూ హర్షం వ్యక్తం చేశారు.

కార్యక్రమంను ఉద్దేశించి మాట్లాడుతూ జగనన్న పాలన జనరంజకంగా ఉందని ఆయన పాలనకు ప్రజలు జేజేలు పలుకుతున్నారని దానికి ప్రధాన కారణం మేనిఫెస్టో హామీల్లో 99.5 శాతం అమలు చేసి నిబద్ధత చాటుకున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారే అని,అందించే ఆ సంక్షేమ పథకాలు కూడా అర్హతే ప్రామాణికంగా పారదర్శకంగా సంతృప్తి స్థాయి లో అందించడం ఆయన ధ్యేయం అని,ఆయన ఈ నాలుగున్నర ఏళ్ళలో 99.5 శాతం అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికీ పథకాలు అందించిన జగనన్న కు సంతృప్తి లేదు ఇంకా పథకం అందని ఒక్కరైనా ఉన్నారేమో అనే ఆలోచనతో జగనన్న సురక్ష - జగనన్న ఎందుకు కావాలి - జగనన్నే భవిష్యత్తు అనే నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి గడప గడపకు వెళ్ళి ప్రజలు సమస్యలు తెలుసుకుని తక్షణ పరిష్కారం చేయడం జరిగిందని,జగనన్న పాలనలో డిబిటీ నాన్ డిబిటీ రూపంలో పేదలకు రూ.5 కోట్ల 80 లక్షల కోట్ల మెర పాలనను వికేంద్రీకరణ ద్వారా ఇంటి గుమ్మం వద్దకే సేవలన్నీ అందిస్తూ సామాజిక న్యాయానికి పెద్దపీట వేసి విప్లవాత్మక సంస్కరణలు తో ప్రగతి పథంలో ప్రతీ గ్రామంలో వార్డు లలో సుపరిపాలనతో అగ్రభాగాన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని నిలబెట్టిన గొప్ప నాయకులు జగనన్న అని,ఆయన పాలన కోసం మనం చెప్పుకోవడం విదితమే అయిన ఆయన పాలనను పక్క రాష్ట్రాల ముఖ్య మంత్రులు సైతం అనుసరించేలా చేసారని,దేశ ప్రధాని మంత్రి మోదీ గారు సైతం మెచ్చుకోవడం జరిగింది అని,ప్రజలకు మంచి చేయడానికి కావల్సింది పెద్ద వయసు అనుభవం కాదు పెద్ద మనసు ఉండాలని అది జగనన్న కు ఉందని,తండ్రి సంపాదించిన ఆస్తులకు వారసులు ఉన్న ఈరోజుల్లో తండ్రి ప్రజా పాలన ఆశయాలకు అనుగుణంగా సేవా వారసత్వం పునతిపుచ్చుకున్న గొప్ప నాయకుడు జగనన్న అని,కరోనా సమయంలో కూడా ఇచ్చిన మాటకు కట్టుబడి పథకాలు అందిం చారని, మహిళలు సాధకారికత తో మహిళలే మహరాణులు ని చేసిన ఘనత ఒక్క జగనన్నదే అని,ఆయన మహిళా పక్షపాతి కనుక వైసిపి ప్రభుత్వం లో అన్నింటా మహిళలకు పెద్దపీట వేసారని,రాబోయే ఎన్నికల్లో మీరంతా ఆయన పక్షాన నిలబడి ఫ్లాన్ గుర్తు పై ఓటేసి ఆయన్ని గెలిపించాలని జగనన్న ముఖ్యమంత్రి అవ్వాలి అంటే భీమిలి లో నన్ను యంయల్ఏ గా గెలిపించాలని - మరో ఓటు మన విశాఖ జిల్లా యంపి అభ్యర్థి బొత్సా ఝాన్సీ ని అఖండ మెజారిటీతో గెలుపించాలని పిలుపు నిస్తూ మాట్లాడారు.

ఈ ప్రచార కార్యక్రమం లో భీమిలి మండలం వైసిపి శ్రేణులు - ఆయా ఆయా పదవుల్లో ఉన్న వారు - సచివాలయం కన్వినర్ లు గృహ సారథులు - కార్యకర్తలు - పాల్గొన్నారు.

## అవసరం కోసం పార్టీలు మారే ఊసరవెల్లిలతో జర జాగ్రత్త



భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): భీమునిపట్నం వైసీపీ పార్టీ నుంచి జడ్పీటీసీగా గెలుపొందిన గాడు. వెంకటప్పాడు,సిగంన బంధ సర్పంచ్ గాడు. వెంకటనారాయణ,సచివాలయం కోఆపరేషన్ నెంబర్ గాడు. తాతి నాయుడు,తాళ్లవలస పంచాయతీ ఉప సర్పంచ్ బుజ్జి రాజు ను వైసీపీ పార్టీ నుంచి బహిష్కరిస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా... భీమిలి వైసీపీ పార్టీ ప్రెసిడెంట్ గాడు.శ్రీను మాట్లాడుతూ... వైసీపీ పార్టీలో చేరి అనేక పదవులు అనుభవించిన వీళ్లు పార్టీ ద్రోహులని తెలిపారు.గత టిడిపి ప్రభుత్వంలో అనేక అక్రమాలకు,అవినీతికి పాల్పడిరని విమర్శలు చేశారు.తల్లి లాంటి వైసీపీ పార్టీ కి ద్రోహం చేసి టిడిపి చేరబోతున్న వీళ్ళను వైసీపీ పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ..జిల్లా కమిటీకి నివేదిక పంపిస్తున్నామన్నారు. అనంతరం వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ ఎలమంచిలి సూర్యనారాయణ మాట్లాడుతూ... టిడిపి నుంచి వచ్చిన వీళ్లకు ఎమ్మెల్యే అవంతి శ్రీనివాసరావు నమ్మి వీళ్ళను అనేక పదవులు ఇచ్చినా ఆ నమ్మకాన్ని కుని చేసిన ఉన్నతమైన పదవులు అనుభవించాలని విమర్శించారు.సొంత గ్రామాలలో విలువ లేని వీళ్లకు రేపు జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో టిడిపి తరపున ఓట్లు అడిగితే ప్రజలు తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు.అనంతరం వైసీపీ సీనియర్ నాయకుడు పెదబాబు మాట్లాడుతూ... విలువలు లేని మనుషులు ఎవరైనా ఉన్నారంటే వీళ్లను ఉదాహరణకు చూపించ వచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెదనాగయ్యపాలెం సర్పంచ్ బొడ్డు దుర్గారావు మీకు దమ్ముంటే టిడిపి ఎమ్మెల్యేని అభ్యర్థిని గెలుపుచుకోండి అని సవాల్ చేశారు. ఈ కార్యక్రమంలో మండలం లో ఉన్న వైసీపీ వైస్ ఎంపీపీ బోని.బంగారు నాయకుడు,సర్పంచ్లు, ఎంపీటీసీ, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్ర జిల్లాల వైసీపీ రీజనల్ కో ఆర్డినేటర్, వై.వి సుబ్బారెడ్డి సమావేశాన్ని విజయవంతం చేయాలి



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): వైసీపీ శ్రేణులతో కలిసి భారీ బహిరంగ సమావేశంలో వైవి సుబ్బారెడ్డి పాల్గొని ఎన్నికల సన్నద్ధతపై దిశా నిర్దేశనం చేయనున్నారు. అని ఎమ్మెల్యే అలజంగి జోగారావు తెలిపారు.సోమవారం తమ క్యాంపు కార్యాలయం లో వై సి పి నాయకులు తో సమావేశం ఏర్పాటు చేసారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రేపు మధ్యాహ్నం 2 గంటలకు స్థానిక ఎమ్మెల్యే నివాసం ప్రక్కన గల బహిరంగ ప్రాంతంలో పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, భూత్ కమిటీ సభ్యులతో కలసి జరగబోయే సమావేశానికి పురపాలక సంఘం పరిధిలో గల ప్రతి వార్డు నుంచి కూడా వైసీపీ శ్రేణులు అందరూ తప్పక హాజరు కావాలని ఎమ్మెల్యే అలజంగి జోగారావు నేడు క్యాంప్ కార్యాలయంలో పట్టణ నాయకు లతో కలిసి నిర్వహించిన సమావేశంలో తెలియచేయడం జరిగినది. ఇప్పటికే ఈ సమావేశం గురించి మూడు మండలాలు పార్టీ అధ్యక్షులకు, ప్రజా ప్రతినిధులకు, ముఖ్య నాయకులకూ ఎమ్మెల్యే స్వయానా తెలియ చేసారు. ప్రతీ బూత్ స్థాయి నుంచి కూడా ముఖ్యంగా 20 మందికి తగ్గకుండా ముఖ్య నాయకులు, కార్యకర్తలు అంతా హాజరు కావాలని ఎమ్మెల్యే పిలుపు ఇవ్వడం జరిగినది.

## అనకాపల్లిలో ఈనెల 7న యోగ ఉపాధ్యాయ శిక్షణ తరగతులు ప్రారంభం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): భారత స్వాభిమాన ట్రస్ట్, పతంజలి యోగ సమితి జార్జ్ క్లబ్ వారి ఆధ్వర్యంలో ఈనెల 7నుండి నెల రోజులపాటు యోగ ఉపాధ్యాయ శిక్షణా తరగతులు ప్రారంభం నిర్వహించనున్నట్టు స్వామి రితిదేవ్ తెలిపారు. భారత్ హరిద్వార్ కేంద్రం స్వామి రాందేవ్ బాబా ఆదేశాల మేరకు స్వామి రితిదేవ్జి అందర్నీ ఆరోగ్య వంతులుగా తీర్చి ఉద్దేశంతో జిల్లా ల వారిగా మరిన్ని యోగ సెంటర్ల్ ఏర్పాటు చేసేందుకు అనకాపల్లి జిల్లా లో అసిస్టెంట్ ఉపాధ్యాయులను తయారు చేసేందుకు నెలరోజుల పాటు శిక్షణా తరగతులు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. సృజనా తరగతిలో పాల్గొనే వారికి సర్టిఫికెట్ లతో పాటు, యోగ రంగంలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు, శిక్షణ తద్వారా పతాంజలి యోగ ఫీట్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ ద్వారా సర్టిఫికెట్లు ఇవ్వబడుతుంది అన్నారు. స్వామి రాందేవ్ బాబా యోగా శిక్షణ పొందిన అంతర్జాతీయ యోగా సర్టిఫికెట్ పొందే అవకాశం కూడా నైపుణ్యత కలిగిన వారికి లభిస్తుంది అన్నారు. మహిళల కు ప్రత్యేక శిక్షణ తరగతులు, కనీస విద్యార్హత పదో తరగతి పూర్తి చేసుకుని 18 నుండి 35 సంవత్సరాల లోబడిన యువతీ యువకులకు అవకాశం ఉంటుందన్నారు. శిక్షణ పొందు సాధకులకు కేవలం నామమాత్రపు రిజిస్ట్రేషన్ ఫీజుతో ఉత్తమ శిక్షణతో సంబంధిత ధ్రువపత్రాలు ఇస్తామన్నారు. ఆసక్తి ఉన్న యువతీ యువకులు ప్రారంభ కార్యక్రమానికి ముందుగానే రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేసుకోవాలన్నారు. ముందుగా ఈ సందర్భంగా జిల్లా కమిటీని స్వామి రితిదేవ్ జీ జిల్లా నలుమూలల విస్తరించే విధంగా ఈ కమిటీ సహాయ సహకారాలు అందిం చాలని కోరారు.

భారత స్వాభిమాన ట్రస్ట్ అనకాపల్లి జిల్లా నూతన కమిటీ ముఖ్య సలహాదారునిగా: పెంటకోట సుబ్రహ్మణ్యం,గౌరవ అధ్యక్షులు: బి ఎస్ ఎం కె జోగి నాయుడు, జిల్లా అధ్యక్షునిగా బీశేట్టి దొరమ్మ నాయుడు, వైస్ ప్రెసిడెంట్: విల్లూరి శ్రీనివాసరావు (జ్యువెలరీ), ఆర్గనైజింగ్ సెక్రటరీగా బీమర శెట్టి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిగా జి .మంగయ్య కోశాధికారులగా కొణతాల శివాజీ, కె వి వి సత్యనారాయణ, పతాంజలి యోగ సమితి అధ్యక్షులు గా కాంద్రేగుల చిన్న, జిల్లా ఉపాధ్యక్షులు కోలపర్తి కన్నబాబు, యువభారత్ అధ్యక్షునిగా పి. సతీష్ (చోడవరం), వైస్ ప్రెసిడెంట్ గా ఆళ్ల సూర్య రామకృష్ణ, మీడియా కన్వీనర్స్ గా కర్రి గంగాధర్,వంశీధర్, రోహిణి (మహిళా యోగా)మహిళా పతాంజలి అధ్యక్షు రాలుగా కాంద్రేగుల ఆదిలక్ష్మి (గవర పాలెం యోగయూనిట్), ఉపా ధ్యక్షురాలుగా బిశెట్టి లక్ష్మి (కొత్తూరు) కిసాన్ ప్రతిభ అధ్యక్షులు : పి సత్యనారాయణ(నాగులపల్లి), వైస్ ప్రెసిడెంట్ గా పెంటకోట సత్యనారాయణ (మునగపాక), అన్ని ప్రాంతాల యోగ సాధకులతో కలిపి కమిటీ మెంబర్లుగా ఏర్పాటు చేయడం జరిగింది.

# నిర్మాణ కార్మికులు న్యాయం చేసే వారికే మా ఓటు



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఆంధ్రప్రదేశ్ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలనిఈ అంశాన్ని అన్ని రాజకీయపార్టీలు తమ ఎన్నికల మేనిఫెస్టోల్లో పెట్టి కార్మికులు కు ఎవరైతే న్యాయం చేస్తారో... వారికే వచ్చే ఎన్నికల్లో ఓటు వేయాలని ఆంధ్రప్రదేశ్ భవన నిర్మాణ కార్మిక సంఘం ఏఐటీయూసీ అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కోన లక్ష్మణ పిలుపునిచ్చారు . సోమవారం మండలం లోని మూల పేట గ్రామం లో భవన నిర్మాణ కార్మిక సంఘం సమావేశం సి హెచ్. అప్పలరాజు అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమ బోర్డుకు తూట్లు పొడిచిందని విమర్శించారు. అన్ని రాష్ట్రాల్లో భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమబోర్డు ద్వారా అనేక సౌకర్యాలు అందుతున్నాయని, అందుకు విరుద్ధంగా సీఎం ఆంధ్రప్రదేశ్ లో జగన్ పాలనలో ఉందన్నారు.పురుచ్చేరి ప్రభుత్వమైతే భవన నిర్మాణ కార్మికులకు పండగ కానుక కింద రూ.3వేలు ఇస్తున్నట్లు తెలిపారు మన ముఖ్యమంత్రి జగన్ మాత్రం భవన కార్మికుల నోట్లో దుమ్ముకొట్టి వారి సంక్షేముబోర్డు నుండి వేలకోట్లు రూపాయలు నవరత్నాలకు మళ్లించడం దుర్మార్గం అని లక్ష్మణ విమర్శించారు. ఇసుక అక్రమ రవాణా సాగిస్తూ వేలకోట్లుదండుకుంటున్నారని, మరో పక్క ఇసుక కొరతవల్ల కార్మికులు పనులు లేక పస్తులుగడిపే పరిస్థితి సృష్టించారని ఆరోపించారు. యిప్పటికే దాదాపు రాష్ట్రం లో 22మంది ఆకలిచావులకు గురయ్యారని, అయినా ఈ ప్రభుత్వానికి కనికరం లేదన్నారు. ఇప్పటివరకు సంక్షేమబోర్డులో దాదాపు 42 వేల క్లైం లు పెండింగులో ఉండగా నెల తరబడి వాటికి పరిష్కారమార్గం చూపడం లేదని ఆయన ముండిపడ్డారు ఇటువంటి కార్మిక వ్యతిరేక, అసమర్థ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపాలని ఆయన పిలుపునిచ్చారు.

గత 5 సంవత్సరాలు భవన కార్మికులకు వైసీపీ ప్రభుత్వం ఏ ఒక్క మేలు చేయకపోగా... 23 లక్షల మంది కార్మికులు చెల్లించిన రిజిస్ట్రేషన్ ఫీజులు 300 కోట్లను ఇతర అవసరాలకు లకు దారి మళ్లించిందని అగ్రహం వ్యక్తం చేశారు కార్యక్రమం లో అధ్యక్షులు సి. హెచ్. అప్పలరాజు, కార్యదర్శి మారేడి పూడి సత్యనారాయణ, చిన్నిసత్తి బాబు, గణేష్, గుమ్మాల నాగేశ్వరరావు, ఆదినారాయణ, పల్ల నర్సింగరావు, తోట సత్తిబాబు, అర్జున్, రాము నాయుడు, పాల్గొన్నారు

# బాధిత కుటుంబానికి భరోసా కల్పించిన ఎమ్మెల్యే వాసుపల్లి



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): దక్షిణ ప్రజల సమస్యలంటే తనవిగా భావిస్తానని, వారితో కొన్ని ఏళ్లుగా అంత సత్సం బంధాలు ఏర్పడ్డాయని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ అన్నారు. 39 వ వార్డు ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం సీహార్స్ జంక్షన్ లో స్థానిక వైసిపి నాయకులు కొల్లి సింహాచలం, ముజీబ్ ఖాన్, సబీరా బేగంతో కలిసి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.

పోర్టు లో డైలీ లేబర్ గా పనిచేస్తున్న ఆర్ మంగవేణి కుమారుడు కిషోర్(25) కు ప్రమాదవశాత్తు రెండు కాళ్లు విరిగిపోయాయి. స్థానిక నేతలు అందించిన సమాచారం మేరకు ఆ ఇంటికి నేరుగా వెళ్లి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఇటువంటి కష్టాల్లో ఆరోగ్యశ్రీని అందించిన జగన్ మోహన్ రెడ్డిని మళ్లీ గెలిపించుకుందామని అన్నారు. ఎంతోమందికి ప్రాణభిక్ష పెట్టి ఐదు లక్షల విలువగల ఆరోగ్యశ్రీని పాతిక లక్షలకు పెంచిన ఘనత జగన్మోహన్ రెడ్డిదేనన్నారు. మన ముఖ్యమంత్రి జగనన్న మళ్లీ అధికారంలోకి వస్తే పేదల ఆనందం భవిష్యత్తు కోసం ఎంతటి దూరమైనా వెళ్తారని వాసుపల్లి వెల్లడించారు. ప్రజలు చంద్రబాబుని అండ్ కో ను నమ్మే పరిస్థితిలో లేరని, మళ్లీ 2024లో ఆమె అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దక్షిణ వైసిపి నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 5న జాప్ ఆధ్వర్యంలో ఉగాది సంబరాలు



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ (జాప్) విశాఖ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఈనెల 5వ తేదీన నిర్వహిస్తున్న ఉగాది సంబరాలను విజయవంతం చేయాలని అధ్యక్షుడు సింగంపల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కేఎం కీర్తన్‌లు తెలియజేశారు. సోమవారం విజెఎఫ్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ యూనియన్లకు అతీతంగా వర్కింగ్ జర్నలిస్టులతో ప్రతి యేటా ఈ ఉగాది సంబరాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎప్పటిలానే ఈ ఏడాది కూడా ఏప్రిల్ 5వ తేదీన శుక్రవారం డాబాగార్డెన్స్ అల్లూరి విజ్ఞాన కేంద్రం వేదికగా ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఈ సంబరాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. అదే రోజు జాప్ మెంబర్షిప్ డ్రైవ్ కార్యక్రమం కూడా నిర్వహించడం జరుగుతుందని, వర్కింగ్ జర్నలిస్టులంతా సభ్యత్వం తీసుకొని తద్వారా యూనియన్ చేపట్టే పలు సంక్షేమ కార్యక్రమాల్లో పాలుపంచుకోవచ్చని అన్నారు. అనేక రకాల సాంప్రదాయ సాంస్కృతిక కార్యక్రమాలతో నిర్వహించే ఈ వేడుకల్లో జర్నలిస్టులంతా వారి కుటుంబ సభ్యులతో సహా పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. మీడియా సమావేశంలో ఉపాధ్యక్షుడు ఎలమంచిలి ఆదినారాయణ, కే బాల కుమార్, కోశాధికారి ఎస్ఎన్ నాయుడు, కార్యదర్శి వడ్డాది వెంకటేష్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ రాపర్తి శ్రీనివాసరావు, ఈసీ మెంబర్లు సిహెచ్ కనకరాజు, విశాఖ సమాచారం కనకారావు తదితరులు పాల్గొన్నారు.

# డిటిసి రవీంద్రనాథ్‌కు ఘన సన్మానం



విజయనగరం: ఉద్యోగ విరమణ చేసిన డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ జిఆర్ రవీంద్రనాథ్‌ను ఘనంగా సన్మానించారు. ఆయన మార్చి 31న ఉద్యోగ విరమణ చేశారు. దీంతో రవీంద్రనాథ్‌ను విశాఖపట్నంలో జరిగిన కార్యక్రమంలో మూడు జిల్లాల రవాణాశాఖ అధికారులు, ఉద్యోగులు ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమానికి ఆ శాఖ జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ వడ్డీ సుందర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రవీంద్రనాథ్ శాఖాపరంగా చేసిన సేవలను కొనియాడారు. సుమారు 36 ఏళ్లపాటు రవాణాశాఖలో సుదీర్ఘ సేవలందించిన రవీంధ్రనాథ్, విధి నిర్వహణలో విశేషంగా రాణించారని అన్నారు. ఆయన సిన్సియారిటీ, కార్యదక్షత, సహృదయత ఇతరులకు ఆదర్శమని పేర్కొన్నారు. రవీంధ్రనాథ్ శేషజీవితం సుఖఃసంతోషాలతో కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నుంచి ఆర్‌టిఓ రమేష్, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు, డిప్యూటీ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వెంకంపేట గ్రామంలో గడప గడపకు వెళ్లి వైసిపి ఎమ్మెల్యే జోగారావు ప్రచారం



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రియతమ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని మళ్ళీ తెచ్చుకోవాలని రాష్ట్ర ప్రజానీకానికి మరింత మేలు జరగాలన్న, రాష్ట్రం మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగాలన్న, అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు నేరుగా అందాలి అన్న, విద్య వైద్య రంగాలు మరింత పురోభివృద్ధి సాధించాలన్న, పేద బడుగు బలహీన వర్గాలకు మరింత న్యాయం చేకూరాలన్న మన వైసీపీ ప్రభుత్వం వచ్చి తీరాలని అందుకు ప్రజలందరూ కూడా పూర్తి మద్దతును అందజేసి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఈ 2024 సార్వత్రికి ఎన్నికల్లో మళ్ళీ మన ప్రజా ప్రభుత్వాన్ని తీసుకురావాలని కోరుతూ పార్వతీపురం నియోజకవర్గ శాసన సభ్యులు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అయిన అలజంగి జోగారావు శుక్రవారం ఉదయాన్నే పార్వతీపురం మండలం వెంకంపేట గ్రామ పంచాయతీ పరిధిలో సోమవారం వరుసగా మూడవ రోజున ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించి గడప గడపకు వెళ్లి ఓటర్లను కలుసుకొని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తనకు ఎమ్మెల్యే గా మరో అవకాశాన్ని ఇచ్చి మళ్లీ ముఖ్యమంత్రిగా మన నాయకులు వైస్ జగన్ ని గెలిపించు కోవాలని పిలుపునిస్తు వారి వద్ద నుంచి ఆశీర్వాదములు తీసుకోవడం జరిగినది.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు మండల పార్టీ అధ్యక్షులు బొమ్మి రమేష్, స్థానిక సర్పంచ్ తీల్ల కృష్ణారావు, పిఎసిఎస్ చైర్మన్ తీల్ల శివున్నాయుడు, వైస్ ఎంపీపీ సిద్ద జగన్నాథ రావు, బంకురి రవి కుమార్, ఎంపీపీ ప్రతినిధి మజ్జి శేఖర్, జడ్పిటిసి ప్రతినిధి బలగ నాగేశ్వరరావు, ఎంపీటీసీ బడే రామారావు, జే సి ఎస్ కన్వినర్ బి వాసుదేవరావు, వైసీపీ సీనియర్ నాయకులు మువ్వల సత్యం నాయుడు, జిల్లా పార్టీ జనరల్ సెక్రెటరీ వి గురు రాజు, తాన్న శ్రీరాములు, గణేష్, సాయి, స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్1 చుట్టూ 250 కోట్లు కుంభకోణంపై మూడో పట్టణ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన ప్రణవ్ గోపాల్



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): . ప్రణవ్ గోపాల్,టియన్ ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు గ్రూప్1 చుట్టూ 250 కోట్లు కుంభకోణం జరిగింది. ఏపిపిఎస్సి ని వైఎస్ఆర్ పి ఎస్సీ చేసేశారు. నిరుద్యోగులను మోసం చేసిన జగన్ మోహన్ రెడ్డి సీఎం అని చెప్పుకునే అర్హత లేదు.

ఈ వైసీపీ పాలకులు లక్షలాది మంది నిరుద్యోగ యువత గుండె కోత చేశారు. రాష్ట్ర హైకోర్టు ఆదేశాలను కూడా భేఖతారు చేశారు. గ్రూప్1 కుంభకోణంలో వైసీపి ప్రభుత్వం పై సిబిఐ విచారణ జరగాలి. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంటరీ అధ్యక్షులు ఎస్.రతన్ కాంత్,బోండా రవికుమార్,బొచ్చ ప్రవీణ్,వెనిగళ్ళ ప్రీతం,టిఎన్ఎస్ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

# ఇంజనీరింగ్ కళాశాల వద్ద ఏఐఎస్ఎఫ్ నాయకులు ఆందోళన




విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): సోమవారం కొమ్మాదిలో వున్న చైతన్య ఇంజనీరింగ్ కళాశాల వద్ద ఏఐఎస్ఎఫ్ నాయకులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి: నాగరాజు ఎన్ఎఫ్ఐడబ్ల్యూ జిల్లా సభ్యులు బి. పుస్పలత మాట్లాడుతూ విద్యార్థి సంఘం నాయకులను,మహిళా సంఘాలను పోలీసలు లోపలికి అనుమతించక పోవడాన్ని తీవ్రంగా తప్పుపట్టారు. మూడు రోజులు గడుస్తున్న నిందితులను ఇప్పటివరకు పట్టుకోలేదని రూప శ్రీ కి న్యాయం చేయాలని కుటుంబ సభ్యులతో కాలేజ్ వద్ద ఆందోళన చేపట్టారు. తక్షణమే నిందితుల విషయాలు బయట పెట్టాలని రూప శ్రీ కుటుంబాన్ని ఆదుకోవాలని కళాశాల గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

# ఏపీ పీజీ సెట్ 2024 నోటిఫికేషన్ విడుదల



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్రప్రదేశ్లో రాష్ట్రవ్యాప్తంగా విశ్వవిద్యాలయాలు, అనుబంధ కళాశాలలో పీజీ కోర్సులలో ప్రవేశాలకు నిర్వహించే అర్హత పరీక్ష ఏపీ పీజీ సెట్ 2024 నోటిఫికేషన్ విడుదల చేసినట్లు కన్వీనర్ ఆచార్య జి. శశిభూషణరావు తెలిపారు. మే 4వ తేదీ వరకు ఆన్లైన్ విధానంలో దరఖాస్తులు స్వీకరిస్తామని చెప్పారు. దీనికి సంబంధించిన నోటిఫికేషన్ను ఈరోజు ఏపీ పీజీ సెట్ చైర్మన్, ఏ యు వి సి ఆచార్య పీవీజీ డీ ప్రసాద్ రెడ్డి చేతుల మీదుగా కార్యాలయంలో విడుదల చేశారు. ఓసీ అభ్యర్థులు 850 రూపాయలు, బీసీ అభ్యర్థులు 750 రూపాయలు, ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగ విద్యార్థులు 650 రూపాయలు దరఖాస్తు రుసుముగా చెల్లించాలని సూచించారు. మే 5వ తేదీ నుంచి మే 15వ తేదీ వరకు 500 రూపాయల అపరాధ రుసుముతో దరఖాస్తులను స్వీకరిస్తారు. మే 16 నుంచి మే 25వ తేదీ వరకు వెయ్యి రూపాయల అపరాధ రుసుముతో దరఖాస్తులను స్వీకరిస్తారు. మే 27 నుంచి 29వ తేదీ వరకు అభ్యర్థులు తమ దరఖాస్తులలో దొర్లిన తప్పులను సరి చేసుకునే అవకాశం కల్పిస్తున్నారు. మే 31వ తేదీ నుంచి వెబ్సైట్ నుంచి అభ్యర్థులు తమ హాల్ టికెట్లను డౌన్లోడ్ చేసుకోవచ్చు. రాష్ట్రవ్యాప్తంగా జూన్ 10 నుంచి 14వ తేదీ వరకు ఏపీ పీజీ సెట్ 2024 పరీక్షలను నిర్వహిస్తారు. పూర్తి వివరాలకు ఏపీ పీజీ సెట్ వెబ్సైట్ సందర్శించాలని కన్వీనర్ ఆచార్య జి. శశిభూషణరావు తెలిపారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ కళాశాల ఓ. ఎస్. డి. లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.


రండి! దర్శించండి!! తరించండి!!!

శ్రీ దత్తాత్రేయ స్వామి మందిరం
మొగలిచెర్ల - నెల్లూరు జిల్లా




లింగసముద్రం మండలం , మొగలిచెర్ల గ్రామము లో సిద్ధిపొందిన అవధూత
శ్రీదత్తాత్రేయస్వామి వారి మాలధారణ
( మండలదీక్ష )
2024 ఏప్రిల్ నెల 1,2,3 తేదిలలో మండల దీక్ష మరియు
అర్ధ మండల దీక్ష 2024 ఏప్రిల్ నెల 21 , 22 తేదిలలో
శ్రీ దత్తాత్రేయ స్వామి మందిరము వద్ద ఇవ్వబడును.
భక్తులెల్లరు శ్రీ దత్తాత్రేయ స్వామి మండల దీక్ష తీసుకొని శ్రీస్వామివారి కృపకు పాత్రులు కాగలరు.
కలశ మహోత్సవం మే నెల 18 వతేది శనివారం జరుగును. మే నెల 19 ఆదివారం రాత్రి కి
శ్రీదత్తాత్రేయ స్వామి వారి తిరునాళ్ళ సందర్భంగా దత్తదీక్ష స్వాములచే పండరిభజన
అగ్ని గుండ ప్రవేశం మరియు దీక్ష విరమణ జరుగును.
గమనిక : మండలదీక్ష తీసుకొను భక్తులకు దీక్షమాలలు శ్రీదత్తాత్రేయ స్వామి వారి సమాధి వద్ద పూజచేసిన పిదప ఆ మాలలచే దీక్ష ఇవ్వబడును.
వివరములకు : వ్యవస్థాపక ధర్మకర్త , శ్రీదత్తాత్రేయ స్వామి మందిరము
99 08 97 36 99 99 48 74 28 65



నారాయణ్ సేవా సంస్థాన్
నర్ సేవా నారాయణ్ సేవ
Since 1985

యొక్క సంయుక్త ఆధ్వర్యంలో

డిసేబుల్డ్ స్క్రీనింగ్ - సెలక్షన్ మరియు ఆపరేషన్ కోసం నారాయణ్ లింబ్ (కృత్రిమ అవయవాలు) మరియు క్యాలిపర్ కొలత శిబిరం

తేది : 07-ఏప్రిల్ 2024, ఆదివారం ఉ | 10.00AM నుండి 4.00PM వరకు
స్థలం : విశ్వనాథ్ కన్వెన్షన్, కళావాణి ఆడిటోరియం, పోర్ట్ స్టేడియం, అక్కయ్య పాలెం, విశాఖపట్నం- (ఆంధ్ర ప్రదేశ్)



క్యాంపింగ్ సేవలు :
- క్లబ్ ఫుట్ మరియు సెరిబ్రల్ పాల్సీతో బాధపడుతున్న వికలాంగులను డాక్టర్ పరీక్షించిన తర్వాత ఆపరేషన్ కోసం ఎంపిక చేస్తారు.
- శిబిరంలో జన్మత : వికలాంగులకు ఉచితంగా పరీక్షలు నిర్వహిస్తారు మరియు వికలాంగ సోదరులు, సోదరీమణులు, అర్హులైతే, ఆపరేషన్ కోసం ఉదయపూర్కు పంపబడుతారు.
- ప్రమాదవశాత్తు అవయవాలు కోల్పోయిన, కాళ్ళు లేని వికలాంగులైన సోదరులు, శిబిరంలో కృత్రిమ అవయావలు కోసం కొలతలు తీసుకుంటారు.
- శిబిరంలో, వికలాంగ సోదరలు మరియు సోదరీమణులు తమ ఆధార్ కార్డ్ ఫొటోకాఫీ మరియు 2 ఫొటోలు, వికలాంగలుల సదరం సర్టిఫికెట్ తీసుకురావాలి.

దరఖాస్తుదారుల

కైలాష్ 'మానవ్'
వ్యవస్థాపకుడు & చైర్మన్
నారాయణ్ సేవా సంస్థాన్

ప్రశాంత్ అగర్వాల్
అధ్యక్షుడు
నారాయణ్ సేవా సంస్థాన్

రిజిస్ట్రేషన్ కోసం సంప్రదించిచ వలసిన నెంబర్స్ 040-24743188, 9573938038
www.narayanseva.org | info@narayanseva.org | +91 294 662 2222 | +91 7023509999
ఈ శిబిరంలో, అధిక సంఖ్యలో దివ్యంగా సోదరులు మరియు సోదరీమణులందరూ పాల్గొని శిబిరం యొక్క ప్రయోజనాలను పొందగలరు.


VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 9949413661, Parawada : Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Araku : Cell: 94401 84106,
VSP : 7981904385, 8885687610, Maddilapalem : 9966708776, Yelamanchili : 9441356676